జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 13 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 244 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఏజెన్సీలో గిరిజనులకే వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తాం




- న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3ను పునరుద్ధరణకు చర్యలు
- గిరిజన సంక్షేమ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి
- “1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం
- జీవో నెంబర్ 3 పునరుద్ధరిస్తాం

**అమరావతి**

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీ.వో నెంబర్ 3 తెచ్చామని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు తీసుకావల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 పునరుద్ధరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ రివ్యూలో గిరిజన సంక్షేమ శాఖ, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ “1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళ రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000 సంవత్సరంలో జీవో ఎంఎస్ నంబర్ 3 తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3 పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా... - మిగతా3లో



## రష్యా మరో ఆఫర్..
## భారత్‌కు ఎస్-500

- ఎస్-500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది
- దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.
- భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం.




## కరాచీలోని క్షిపణి స్థావరంపై భారత్ దాడి

- ఐఏఎఫ్ అధికారి వెల్లడి
- అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరానికి నష్టం
- ‘మా వైమానిక రక్షణ సంసిద్ధత సైనిక స్థావరాలకు లేదా పౌరులకు భూమిపై ఎలాంటి నష్టం జరుగకుండా చూసుకున్నది
- అయితే, శత్రువు మరోసారి బలప్రదర్శనకు దిగాడు. పోరాటం కోరుకున్నాడు.



## గతకొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది

- లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్
- అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు.
- పర్యాటకులు, భక్తులు, యాత్రికులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు’
- మన ఎయిర్ ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను టార్గెట్ చేయడం చాలా కఠినమైన అంశం

# అత్యవసర పనులూ నాణ్యతగా ఉండాలి

- గేట్ల మరమ్మత్తులు, కాలువల్లో పూడికతీత పనులకు రూ. 344 కోట్లు విడుదల
- ఇరిగేషన్ అధికారులతో జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు
- అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు పిలవడానికి అనుమతిచ్చింది
- నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టడం యొక్క ప్రధాన లక్ష్యం



**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా కాలువల్లో పూడిక తీత, గుర్రపుడెక్క, తూటికాడ తొలగింపు, షట్టర్లు, గేట్ల మరమ్మత్తులు, గ్రీజు పెట్టడం వంటి నిర్వహణ పనుల కోసం ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 344 కోట్లు విడుదల చేశారని, ఈ పనులను స్వీయ పర్యవేక్షణ చేస్తూ, మే చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. సోమవారం విజయవాడలో జలవనరుల క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలు, ఎస్ఈలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారాయన. ఈ సమావేశంలో ఇరిగేషన్ - మిగతా3లో

# నర్సుల సేవలు అమోఘం



- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులకు సత్కారం
- నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుంది
- ‘విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు.

**అమరావతి**

వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో... రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో సమావేశం అయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మంది స్టాఫ్ నర్సులను సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్ లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రిలో - మిగతా3లో




## ప్రతి ఏటా నర్సులకు అవార్డులు

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నర్సుల సేవలు అద్వితీయం
- ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలి
- కాంట్రాక్ట్ పద్దతిన త్వరలో 5,300 నర్సింగ్ పోస్టుల భర్తీ
- అంతర్జాతీయ నర్సుల దినోత్సవంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ట్రంప్‌నకు షాక్ ఇచ్చిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ :** ఆక్రమిత కాశ్మీర్‌పై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదని ప్రధాని తేల్చి చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ అంశం పరిష్కరించు కునేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా చెప్పిన వేళ ప్రధాని వ్యాఖ్యలు ఒక్కసారిగా హీటెక్కించాయి. కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటేనని మోదీ కుండ బద్దలు కొట్టారు. కాశ్మీర్ విషయంలో ఇంతకు మించి మాట్లాడేదేమీ లేదని సుస్పష్టం చేశారు. ఉగ్రవాదులను అప్పగించే విషయంపై పాక్ మాట్లాడితే.. మేమూ మాట్లాడు తామని ప్రధాని మోదీ చెప్పారు. ఇక త్రివిధ దళాల అధిపతులకు మోదీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదని అన్నారు. పాక్ దాడులకు దిగితే, భారత్ సైతం ఎదురుదాడి చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. పాక్ కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండంటూ త్రివిధ దళాల అధిపతులకు ప్రధాని మోదీ సూచించారు. అటు నుంచి తుపాకీ గుళ్లు వస్తే భారత్ నుంచి మిస్సైల్స్ ప్రయోగించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపామన్నారు. ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్ చేతులెత్తేసిందని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సీమాంతర ఉగ్రవాదంతో ముడిపెట్టామని.. ఉగ్రదాడులు ఆగే వరకు ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఈ భేటీకి త్రివిధ దళాల అధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ హాజరయ్యారు. అత్యున్నత స్థాయి అధికారులతో జరిగిన ఈ సమావేశంలో ప్రధాని మోదీ పైవిధంగా స్పందించారు. ఇక వరుసగా నాలుగు రోజులు పాటు పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో



భారత్‌పై దాడులకు తెగబడింది. వీటిని భారత్ తిప్పికొట్టింది. ఇంతలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను ఆయన ప్రకటించారు. ఆ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కాల్పులు విరమణను ఇరు దేశాలు పాటిస్తున్నాయంటూ ఆయన కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని మరోసారి చాటింది. భారత్ సరిహద్దు భూభాగంలోకి కాల్పులు జరిపింది. వీటిని భారత్ సైన్యం తిప్పికొంది. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న వేళ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. పార్లమెంట్ ఉభయ సభల సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇదే అంశంపై ఇప్పటికే ప్రధాని మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం లేఖ రాసిన విషయం విధితమే.

ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా స్పందించింది. ఆ క్రమంలో భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి.

అలాంటి వేళ పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు నిర్వహించింది. దీనికి ఆపరేషన్ సిందూర్ అని భారత్ పేరు పెట్టింది. ఈ దాడి తర్వాత భారత్‌లోని సరిహద్దు వెంబడి ఉన్న రాష్ట్రాలపైకి పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో దాడులకు తెగబడింది. వాటిని భారత్ తిప్పి కొట్టింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య యుద్ధం తప్పదన్నట్లుగా పరిస్థితులు వేడెక్కాయి. అలాంటి వేళ అమెరికా జోక్యం చేసుకొని ఈ రెండు దేశాల కాల్పుల విరమణ పాటిస్తాయని స్పష్టం చేసింది.

# యూపీలో డిఫెన్స్ కారిడార్

**లక్నో :** భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ తన సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో, యూపీ డిఫెన్స్ కారిడార్‌లోని ఆరు నోడ్‌ల లో ఒకటిగా, బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి తయారీ యూనిట్‌ను స్థాపించింది. రూ.300 కోట్ల పెట్టుబడితో నిర్మితమైన ఈ యూనిట్ ప్రారంభమైంది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ యూనిట్, రక్షణ రంగంలో స్వావలంబనను సాధించాలన్న భారత్ లక్ష్యానికి ఒక సంచలనాత్మక ముందడుగుగా పరిగణించ బడుతోంది.లక్నోలోని ఈ బ్రహ్మోస్ తయారీ యూనిట్ నిర్మాణం కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో పూర్తయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం, బ్రహ్మోస్ ఏరోస్పేస్ సమర్థతను ప్రదర్శిస్తుంది. డిసెంబర్ 2021లో ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్ కోసం 80 హెక్టార్ల భూమిని ఉచితంగా కేటాయించింది.శ్రీహరి ప్రతాప్ షాహి ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను నిశితంగా పర్యవేక్షించి, రికార్డు సమయంలో పూర్తి చేసింది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణులతో పాటు ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తికి కూడా వేదికగా మారనుంది, లక్నోను రక్షణ తయారీ రంగంలో కొత్త గుర్తింపును సాధించే కేంద్రంగా నిలిపే అవకాశం ఉంది.బ్రహ్మోస్ క్షిపణి భారత్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రష్యాకు చెందిన ఔఖా మాషినోస్ట్రోయెని సంయుక్త సహకారంతో రూపొందిన అత్యంత శక్తివంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఈ జాయింట్ వెంచర్‌లో భారత్ 50.5%, రష్యా 49.5% వాటాను కలిగి ఉంది, ఇది భారత ప్రభుత్వం విదేశీ ప్రభుత్వంతో చేపట్టిన తొలి రక్షణ సహకార సంస్థగా నిలిచింది. 'బ్రహ్మోస్' పేరు భారత్ యొక్క బ్రహ్మపుత్ర నది (బలం), రష్యా మోస్క్వా నది (శాంతి) నుంచి ఉద్భవించింది. 290?400 కిలోమీటర్ల పరిధి, మ్యాక్ 2.8 వేగం, 200?300 కిలోల వార్‌హెడ్‌తో, బ్రహ్మోస్ శత్రు రక్షణ



వ్యవస్థలను ఛేదించగల సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన క్షిపణులలో ఒకటిగా పరిగణించబడుతుంది. భారత్?పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో, లక్నోలో బ్రహ్మోస్ యూనిట్ స్థాపన భారత్ జాతీయ భద్రతను బలోపేతం చేసే కీలక చర్యగా పరిగణించబడుతోంది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని వేగవంతం చేయడం ద్వారా భారత సైన్యం యొక్క సన్నద్ధతను మరింత పటిష్ఠం చేస్తుంది. అదనంగా, ఈ ప్రాజెక్ట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి ఊతం ఇస్తుంది. ఈ యూనిట్ సుమారు 500 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది, అలాగే వేలాది నైపుణ్యం కలిగిన, సాధారణ కార్మికులకు పరోక్ష ఉపాధిని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యూపీలో ఏరోస్పేస్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ఆధునిక తయారీ సాంకేతికతలను రాష్ట్రంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.లక్నోలోని బ్రహ్మోస్ యూనిట్ ఉత్తరప్రదేశ్‌లో అధునాతన రక్షణ తయారీ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ యూనిట్ రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలకు కొత్త ఊపును అందిస్తుంది. స్థానిక సంస్థలకు సాంకేతిక అభివృద్ధి, వ్యాపార అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యూపీ డిఫెన్స్ కారిడార్ భారత్ యొక్క రక్షణ తయారీ రంగంలో కీలక కేంద్రంగా రూపొందుతోంది, ఇది జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. అదనంగా, ఈ యూనిట్ భవిష్యత్తులో ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తిని కూడా చేపట్టే అవకాశం ఉంది, ఇది రాష్ట్రాన్ని రక్షణ ఆవిష్కరణల కేంద్రంగా మార్చవచ్చు.

# గతకొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించి ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉగ్రవాదుల స్వభావం మారిపోయిందని ఈ సందర్భంగా లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. 'గత కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది. ఉగ్రవాదులు తమ స్వభావాన్ని మార్చుకున్నారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. పర్యాటకులు, భక్తులు, యాత్రికులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు' అని రాజీవ్ ఘాయ్ పేర్కొన్నారు. ఆ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ ఓ క్రికెట్ స్టోరీ చెప్పారు. మన ఎయిర్ ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను టార్గెట్ చేయడం చాలా కఠినమైన అంశమన్నారు. ఆ అంశాన్ని ఆయన వివరిస్తూ ఓ క్రికెట్ సంఘటన గుర్తు చేశారు. అయితే ఇవాళ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టుల నుంచి రిటైర్ అయ్యారని, అతను తనకు ఫేవరేట్ క్రికెటర్ అని తెలిపారు. ఇక 1970 దశకంలో యాషెస్ సిరీస్ ఒకటి జరిగిందని, ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను ముచ్చమటలు పట్టించారన్నారు. ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను ఆస్ట్రేలియా బౌలర్లు జెఫ్ థాంప్సన్, డెన్నిస్ లిల్లీలు కూల్చేశారన్నారు. ఆ సమయంలో ఆస్ట్రేలియాలో ఓ నానుడి వచ్చిందని, యాషెస్ టు యాసెస్, డస్ట్ టు డస్ట్, ఇఫ్ థామో డోంట్ గెట్ యా, లిల్లీ మస్ట్ అన్న ప్రావర్బ్ పుట్టింద న్నారు. అంటే ఒకవేళ జెఫ్ థాంప్సన్‌ను తప్పించుకున్నా.. డెన్నిస్ లిల్లీకి బ్యాటర్ చిక్కాల్సిందే అన్న రీతిలో ఆ స్టేట్మెంట్ ఉంది.



ఈ అంశాన్ని పరిశీలిస్తే, నేను చెప్పేది మీకు అర్థం అవుతుందని, ఒకవేళ అన్ని పొరలు దాటినా.. ఈ వ్యవస్థలోని ఏదో ఒక దగ్గర గట్టి ప్రతిఘటన తప్పదని పాకిస్థాన్‌కు తనదైన స్టయిల్‌లో ఘాయ్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించాయి. మూడు దళాలకు చెందిన డీజీఎంవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద మౌళిక సదుపాయాలు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఫైట్ చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదులను టార్గెట్ చేసిన సమయంలో పాకిస్థాన్ మిలిటరీ జోక్యం చేసుకున్నదని, ఉగ్రవాదులకు అనుకూలంగా వ్యతిరేకించిందని, అందుకే తాము రెస్పాండ్ అయినట్లు వారు వివరించారు.

## కరాచీలోని క్షిపణి స్థావరంపై భారత్ దాడి




**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన సైనిక దాడిలో పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించింది. సరిహద్దులో ఉద్రిక్తతలు పెంచిన ఆ దేశానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) ధీటుగా బదులిచ్చింది. కరాచీ సమీపంలోని కీలకమైన సైనిక స్థావరం మాలిర్ కంటోన్మెంట్‌పై దాడి చేసింది. అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరానికి నష్టం కలిగించింది. కాగా, సోమవారం త్రివిధ దళాధికారుల మీడియా సమావేశం సందర్భంగా ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్, ఎయిర్ మార్షల్ కేకే భారతి దీనిని ధృవీకరించారు. పాకిస్థాన్ డ్రోన్, యూఏవీ దాడులకు ప్రతిస్పందనగా ఆ దేశ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. 'మా వైమానిక రక్షణ సంసిద్ధత సైనిక స్థావరాలకు లేదా పౌరులకు భూమిపై ఎలాంటి నష్టం జరుగకుండా చూసుకున్నది. అయితే, శత్రువు మరోసారి బలప్రదర్శనకు దిగాడు. పోరాటం కోరుకున్నాడు. దానికి మేం సిద్ధంగా ఉన్నాం. కచ్చితమైన ప్రతిస్పందనలో మరోసారి అతడి (పాకిస్థాన్) సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాం. మాలిర్ కంటోన్మెంట్‌లోని ఎస్ఏఎం (సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణి) స్థావరం కూడా ఇందులో ఉన్నది' అని మీడియాకు వెల్లడించారు. భారత వైమానిక దాడుల్లో పాకిస్థాన్‌లోని సర్గోధా, రహీం యార్ ఖాన్, చక్లాలాలోని నూర్ ఖాన్, సుక్కూర్, భోలారి, జకోబాబాద్ వైమానిక స్థావరాలకు గణనీయంగా నష్టం జరిగిందని ఆధారాలతో సహా ఆయన వివరించారు.

## రష్యా మరో ఆఫర్.. భారత్‌కు ఎస్-500



ఇంటర్నెట్ డెస్క్: భారత గగనతల రక్షణ వ్యవస్థకు ఎస్-400 సిస్టమ్ కీలకంగా మారింది. పాక్ ప్రయోగించిన మిసైళ్లు, మొదలు అనేక గగనతల దాడులను ఎస్-400 సమర్థవంతంగా తిప్పికొట్టింది. అయితే, ఇంతకు మించిన సామర్థ్యం గల ఎస్-500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.

**ఏమిటీ ఎస్-500**

ఎస్-400 కంటే ఎక్కువ సామర్థ్యంతో ఎస్-500ను రూపొందించారు.. నిపుణులు చెప్పేదాని ప్రకారం, బహుళ దశలు కలిగిన ఈ వ్యవస్థ శత్రుదేశ అస్త్రాలను ధ్వంసం చేయగలదు. అటు అంతరిక్షంలోని టార్గెట్స్ కూడా ధ్వంసం చేయగలదు. భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. ఫైటర్‌జెట్స్, క్రూయిజ్ మిసైల్స్, హైపర్‌సానిక్ మిసైల్స్, శత్రుదేశ నిఘా శాటిలైట్స్‌ను కూడా తుత్తునియలు చేయగలదు. భూఉపరితలం నుంచి 200 కిలోమీటర్ల పైన ఉన్న టార్గెట్స్‌ను కూడా నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. మొత్తం 600 కిలోమీటర్ల పరిధిలోని శత్రుదేశ మిసైళ్లు మొదలు విమానాల వరకూ ఏవీ దీని ధాటి ముందు నిలువలేవు. మాక్ 20 వేగంతో వస్తున్న 10 టార్గెట్స్‌ను ఏకకాలంలో ధ్వంసం చేయగల సత్తా దీనికి ఉంది. ఎస్-500ను అల్మాజ్ ఆంటే సంస్థ డిజైన్ చేసింది. 2021లో దీన్ని రష్యా అంతరిక్ష భద్రతా దళంలో ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన తొలి రెజిమెంట్ ఇప్పటికే అందుబాటులో ఉంది. ఒక వేళ ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే భారత్ దీన్ని సరిహద్దు రాష్ట్రాలైన పంజాబ్, రాజస్థాన్, ఈశాన్య రాష్ట్రాలు, లద్దాఖ్ అరుణాచల్ ప్రదేశ్‌లతో పాటు తీర ప్రాంతాలై ముంబై, చెన్నై, వైజాగ్ నగరాలకు రక్షణగా మోహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, పాక్ దాడులను తిప్పి కొట్టేందుకు వీలుగా వీటి మోహరింపు ఉంటుందని చెబుతున్నారు.

## భారత్‌కు మద్దతుగా బెలుచిస్తాన్ ఆర్మీ

**ఇస్లామాబాద్ :** భారత్ పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.. సోమవారం ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌కు మద్దతు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ .. పాకిస్తాన్ పై దాడి చేయాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమ సరిహద్దు నుండి మద్దతు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పాక్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే.. పాక్‌పై దాడి చేస్తామని పేర్కొంది.. భారత్ చర్యను మేం స్వాగతిస్తున్నామని.. భారత్‌కు సైనిక శక్తిగా నిలుస్తామని ప్రకటించింది.. పాక్‌ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలంటూ కోరింది.పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారతదేశం నుంచి సహాయం కోరుతూ.. ఆదివారం లేఖ రాసింది.. భారతదేశం పాకిస్తాన్ పై దాడి చేయాలని కోరింది. భారతదేశం ఒక అడుగు ముందుకు వేయాలి.. పశ్చిమ దేశాల నుండి దానిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక.. రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీగా ఎదిగిందని స్పష్టం చేసింది.పాకిస్తాన్ శాంతి ? కాల్పుల విరమణ ప్రకటనలను తప్పుడు ప్రచారం.. మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య మాత్రమే అని లేఖలో పేర్కొంది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని తాము భారతదేశం, ప్రాంతీయ శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరింది.. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా అభివర్ణించిన , పాకిస్తాన్ నిఘా సంస్థ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొంది.ఎలాంటి బాహ్య మద్దతు లేకుండా, బలూచిస్తాన్ గడ్డపై పాకిస్తాన్ లాంటి అణ్వాయుధ శక్తిని అనేక రంగాల్లో ఓడించామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తాన్‌ను దాని మూలాల నుండి నిర్మూలించడానికి భారతదేశం తమకు రాజకీయ, దౌత్య, సైనిక మద్దతు ఇవ్వాలి. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఎ తెలిపింది.భారతదేశం పాకిస్తాన్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికిసిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది. ప్రపంచం ఈ అవకాశాన్ని గుర్తించకపోతే, బలూచ్ ప్రజలు ఈ పోరాటాన్ని స్వయంగా కొనసాగిస్తారని చెప్పింది. స్వతంత్ర బలూచిస్తాన్ మాత్రమే ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, సమతుల్యత, ఉగ్రవాదాన్ని అంతం చేయగలదని పేర్కొంది.

# ఏజెన్సీలో గిరిజనులకే వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తాం

-మొదటిపేజీ తరువాయి

వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్ ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్దిని కోల్పోయారు" అని సిఎం అన్నారు.

జీవో నెంబర్ 3 పునరుద్దరిస్తాం

జీవో నెంబర్ 3 పునరుద్దణ లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణామాలపై అధికారులతో సీఎం చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్దిని పునరుద్దరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3 పునరుద్దరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి సిఎం అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో తిరిగి ఈ ఉత్తర్వుల ద్వారా లభించే లబ్దిని




గిరిజనులకు తిరిగి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని... ఇందులో భాగంగా న్యాయ పరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సిఎం అన్నారు.

మూడు ఆప్షన్లు..

జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండవ ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి యొక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, మూడవ ఆప్షన్‌గా సుప్రీంకోర్టు సూచించినట్టు 50 శాతం మించకుండా స్థానిక గిరిజనులకే రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిక్షించడం వంటి అవకాశాలను అధికారులు సిఎం దష్టికి తీసుకువచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ "గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో గిరిజనుల హక్కులకు కట్టుబడి ఉన్నామని...ఎన్నికల సమయంలో చెప్పినట్లు జీ.వో నెంబర్ 3 పునరుద్దరించడం లేదా...అదే స్థాయిలో గిరిజనులకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నాం. ఈ విషయంలో జాతీయ స్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడా సంప్రదింపులు జరపాలి" అని సిఎం అన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు...విద్య%-%వైద్య సదుపాయాలు కల్పిస్తూ, ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. వారికి న్యాయం చేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# కేశినేని యూ టర్న్...

**విజయవాడ :** బెజవాడ పాలిటిక్స్ మళ్లీ హీటెక్కుతున్నాయి. మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి యాక్టివ్ అవుతున్నారు. రాజకీయంగా ఆయన త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. తిరిగి వైసీపీలో యాక్టివ్ అవ్వాలని ఆయన యోచిస్తున్నారని సమాచారం. విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నానిని పార్టీ నాయకత్వం పక్కన పెట్టింది. ఆయన సోదరుడు కేశినేని చిన్నిని పార్టీలోకి తీసుకు వచ్చి మంచి స్థానం ఇచ్చింది. అయితే ఆగ్రహించిన కేశేనేని నాని టీడీపీని వీడి వైసీపీలోకి వెళ్లిపోయారు 2024 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేశినేని నాని సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పారు.రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే ఆయన తిరిగి రాజకీయంగా యాక్టివ్ అవుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. తనకు విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే తిరిగి వైసీపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు. కేశినేని నాని రాజకీయంగా రీ ఎంట్రీ ఇవ్వాలంటూ ఆయన సన్నిహితులు కూడా వత్తిడి తెస్తున్నారు. పదేళ్ల పాటు అనుభవించిన దర్పం, రాజకీయానికి దూరం కావడం ఇష్టం లేని నాని తిరిగి ఫ్యాన్ వైపు చూస్తారంటున్నారుకేశినేని నాని తొలుత బీజేపీ చేరాలనుకున్నా కూటమిలో టీడీపీతో కలసి ఉండటంతో తనకు బెజవాడ టిక్కెట్ దొరకదని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అందుకే బీజేపీ వైపు కాకుండా తిరిగి వైసీపీలోనే యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. మంచి సమయం చూసుకుని ఆయన తిరిగి వైసీపీలో యాక్టివ్ అవుతారని బెజవాడలో టాక్ బలంగా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం పై ఏడాది పాలనలో ఏర్పడిన అసంతృప్తి ఈసారి



తన గెలుపునకు ఖచ్చితంగా కారణమవుతుందని భావిస్తున్నారు. తనను నమ్ముకున్న వారికి కూడా న్యాయం చేయాలంటే రాజకీయాలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారని, అందుకే త్వరలోనే కేశినేని భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడే అవకాశముందని తెలిసింది.అందుకే ట్రయల్ లో భాగంగా తన సోదరుడు, ప్రస్తుత విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై రోజూ ఆరోపణలు చేస్తున్నారు. నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ రోజుకొక పోస్టు పెడుతున్నారు. విశాఖలో అర్సా సంస్థలకు భూముల కేటాయింపు నుంచి విమర్శలు మొదలుపెట్టిన కేశినేని నాని తాజాగా మద్యం కుంభకోణంలో కూడా చిన్ని ప్రమేయం ఉందన్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇదంతా తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్ అంటూ టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. అయినా వెనక్కు తగ్గని కేశినేని నాని విజయవాడ ఎంపీపైన, తన సోదరుడినే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండటంతో బెజవాడ ఎంపీగా పోటీ చేయడానికేనని విశ్లేషకులు కూడా అంటున్నారు. మరి ఎప్పుడు ప్రకటన వస్తుందన్నది చూడాలి. ఈ నేపథ్యంలోనే బెజవాడ పాలిటిక్స్ హీటెక్కాయి.

# మద్యం కుంభకోణంలో తవ్వేకొద్దీ విస్తుపోయే నిజాలు

**నెల్లూరు :** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే సిఐడి ప్రాథమిక స్థాయి విచారణ చేపట్టింది. అటు తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటయింది. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి దర్యాప్తు బృందం విచారణను కొనసాగించింది. దాదాపు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో చాలామంది అనారోగ్యానికి గురైనట్లు నిపుణుల కమిటీ సంచలన నివేదిక ఇచ్చింది. కాలేయంతో పాటు నాడీ సంబంధిత వ్యాధులు భారీగా పెరిగాయని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ జరిగిందన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడి ఎంట్రీ ఇచ్చింది. సిట్ దర్యాప్తు నివేదిక అనుగుణంగా విచారణ చేపట్టేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది.మద్యం కుంభకోణం పై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. అదే సమయంలో నిపుణుల కమిటీ సైతం అప్పటి మద్యంతో జరిగిన అనారోగ్య అనర్ధాలను గుర్తించే పనిలో పడింది. అయితే నిపుణుల విచారణలో సంచలన అంశాలు బయటపడ్డాయి. 2019 నూతన మద్యం పాలసీ అందుబాటులోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. అయితే ఈ దుకాణాల్లో లభించిన మద్యం తాగిన వారిలో కాలేయవ్యాధులు రెట్టింపు అయ్యాయి. సాధారణంగా మద్యం తాగితే కాలేయ వ్యాధులు సంక్రమిస్తుంటాయి. 2014 నుంచి 2019 మధ్య 14 వేల వరకు ఉన్న మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధులు.. 2019 తర్వాత రెట్టింపు అయ్యాయి. రికార్డు స్థాయిలో 29,369 కి పెరిగాయి. ఐదేళ్లతో పోలిస్తే ఏకంగా 100% రుగ్మతలు పెరిగాయి. నాడీ సంబంధిత వ్యాధుల పరిస్థితి కూడా అలానే ఉంది. ఏకంగా నాడీ వ్యాధులు 892 శాతానికి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మద్యం తాగిన వారిలో 2014 నుంచి 2019 మధ్య నాడి సంబంధిత వ్యాధిగ్రస్తులు 1276 మంది ఉంటే.. 2019 తర్వాత ఆ సంఖ్య 12,663 కు చేరడం విస్మయ పరుస్తోంది.కిడ్నీ వ్యాధులు, మానసిక రుగ్మతలకు అప్పటి మద్యం కారణమని తాజా విచారణలో వెల్లడయ్యింది. 2019 అక్టోబర్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రారంభించింది. అయితే అంతకుముందు అన్ని రకాల ప్రీమియం బ్రాండ్లు అందుబాటులో ఉండేవి. కానీ దేశంలో ఎక్కడా చూడని, వినని మద్యం బ్రాండ్లు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో లభించేవి. అప్పట్లో నాసిరకం మద్యం అమ్మకాలపై విపక్షాలు గట్టిగానే ప్రశ్నించాయి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెట్టింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం డిస్టలరీలన్నీ వైయస్సార్సీపీ నేతల వేనని ఆరోపణలు ఉన్నాయి. ఏ కంపెనీ కమిషన్లు ఎక్కువగా ముట్టచెబితే వాటి సరఫరాకు అప్పటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేది. మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన రాజ్ కసిరెడ్డి నేతృత్వంలో అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు హైదరాబాదులో ఈ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రతి మద్యం సీసా పై 50 రూపాయల కు తగ్గకుండా కమిషన్లు దండుకున్నారని సిట్ దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది. నాసిరకం మద్యం సరఫరా చేసి.. ప్రజారోగ్యానికి భంగం వాటిల్లినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. చాలా రుగ్మతలతో ప్రజలు చనిపోయారు. కానీ అవన్నీ నాసిరకం మద్యం వల్లేనని ఆరోపణలు వచ్చినా.. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస స్థాయిలో కూడా స్పందించలేదు.ఇప్పటివరకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ చేపట్టింది. విచారణలో తేలిన అంశాలను.. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈడి మరోసారి దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా దర్యాప్తులో పలు అంశాలపై దృష్టి పెట్టింది. అప్పట్లో జాతీయ ప్రీమియం బ్రాండ్లను పక్కనపెట్టి.. వైయస్సార్ కాంగ్రెస్ నేతలకు చెందిన కంపెనీల నుంచి, కమిషన్లు ఎక్కువగా ఇచ్చిన సంస్థల నుంచి మద్యం ఆర్డర్ చేసినట్లు పక్కా ఆధారాలు సేకరించినట్లు సమాచారం. జాతీయస్థాయిలో పేరుమోసిన ప్రీమియం మద్యం బ్రాండ్లను పక్కనపెట్టి.. ఆంధ్ర గోల్డ్ విస్కీ, గుడ్డు ఫ్రెండ్స్ విస్కీ, డేర్ హౌస్ బ్రాందీ, ఛాంపియన్ స్పెషల్ విస్కీ, హాట్స్ డిజైర్ విస్కీ వంటి కొత్త, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన ప్రాణులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేశారని తాజాగా తేలింది. కేవలం నాసిరకం మద్యంతో ఏపీ ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లిందని తెలియడం సంచలనం కలుగుతోంది.

## అత్యవసర పనులూ నాణ్యతగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడా కమీషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. గుర్రపుడెక్క, తూటికాడ వంటి వాటి తొలగింపుకోసం, మందుల పిచికారీకి డ్రోన్లు సైతం వినియోగించుకోవాలని సూచించారాయన. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు పిలవడానికి అనుమతిచ్చిందని, నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టడం యొక్క ప్రధాన లక్ష్యం, 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్దితికి తీసుకురావడం అని ఆయన అధికారులకు సూచించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్దితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్ కు ఇవ్వాలని ఆదేశించారు. సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలి.ఇలా పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎట్టి పరిస్దితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి నిమ్మల రామానాయుడు, గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యత తో పూర్తి చేయాలని ఆదేశించారు.

## నర్సుల సేవలు అమోఘం

-మొదటిపేజీ తరువాయి

ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిమ్మల్ని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు.

## ప్రతి ఏటా నర్సులకు అవార్డులు

**అమరావతి :** ప్రతి ఏటా నర్సులకు అవార్డులు ఇస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్, మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైందని, సేవా భావంతో పనిచేస్తేనే ఆ వత్తికి న్యాయం చేయగలరని అని అన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా పాటుపడతారో నర్సులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తమ సేవలను అవిధంగానే అందిస్తున్నారన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్నవారు సైనికులుకన్నా తక్కువేమీ కాదన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో వీరు అందించిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించుకున్నారన్నారు. రోగులకు చిరునవ్వుతో సేవలందించి వారిని చిరునవ్వుతో ఇంటికి పంపించేలా పనిచేయాలన్నారు. తమ పవిత్ర వత్తికి న్యాయం చేస్తున్నామా లేదా అనేది ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హక్కుల గురించి మాట్లాడుతున్నపుడు బాధ్యతలను కూడా మర్చిపోకూడదన్నారు. ప్రజలకు మేం జవాబుదారీ కాబట్టి బాధ్యతల నిర్వహణపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తామని, మానవతా దక్పథంతో కూడా ఆలోచిస్తామన్నారు. నేను బాధ్యతల గురించి మాట్లాడితే నన్నే ప్రశ్నిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్దితిలో 5,300 నర్సింగ్ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను నవ్వుతూ ఆహ్వానించి, వైద్యం అందించి, సంతోషంగా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డీ.ఎస్.వీ.ఎల్. నర్సింహమ్ మాట్లాడుతూ నర్సుల ఉద్యోగ అవకాశాల్లో మెరుగుదల కోసం విదేశీ భాషల్లో శిక్షణను అందించనున్నామన్నారు. దీనివల్ల గ్లోబల్ గా మన వాళ్లు నర్సుల పోస్టులను అందుకోగలరన్నారు.

**అవార్డులు వీరికే..**

రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి అవార్డుల్ని అందుకున్నవారిలో విశాఖపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సత్యవల్లి, విశాఖపట్నం అమెరికన్ ఎన్ఆర్ఐ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిబా ఫ్రాన్సిస్, రేణిగుంట పిహెచ్‌సి ఎంపిహెచ్‌డబ్ల్యు పి. రోహిణి, జంగారెడ్డిగూడెం ఎన్ఎంఎన్ ఏరియా ఆసుపత్రి స్టాఫ్ నర్సు మేడిడి నిరీక్షణ కుమారి, తిరుపతి పద్మావతి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. గంగాభవాని ఉన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (అకడమిక్) డాక్టర్ రఘునందనరావు, ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్ వైవ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ కే. సుశీల, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీ. వెంకటేశ్వరరావు, ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జెనీ కెంప్, డిప్యూటీ డైరెక్టర్ (నర్సింగ్) ఎస్. జ్యోతి, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరలు పాల్గొన్నారు.

## రాజకీయాలకు గల్లా ఫ్యామిలీ దూరమేనా




**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో గల్లా కుటుంబం రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నట్లే కనిపిస్తుంది. ఇక ఆ కుటుంబం నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యే వారు కూడా కనిపించడం లేదు. గల్లా అరుణ కుమారి వృద్ధాప్యంతో ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇక ఆమె కుమారుడు గల్లా జయదేవ్ కూడా గతంలో గుంటూరు ఎంపీగా రెండు సార్లు గెలిచి తర్వాత 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాలకు కొంతకాలం విరామం ఇస్తున్నట్లు ప్రకటించారు. 2024 జరిగిన ఎన్నికల్లోనూ కూటమికి వీచిన బలమైన గాలిలో గల్లా జయదేవ్ ఖచ్చితంగా విజయం సాధించే వారు. మరోసారి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యేవారు. అంతా బాగుంటే కేంద్ర మంత్రిగా కూడా అయ్యేవారు. కానీ తనంతట తానే తప్పుకోవడంతో ఆయన స్థానంలో గుంటూరు ఎంపీగా పోటీ చేసి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రమంత్రి అయ్యారు.2024 ఎన్నికలకు ముందు గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పారు. అయితే కొద్దికాలమేనని, తాను మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ఆయన తెలిపారు. వ్యాపారాలను గాడినపెట్టేందుకు వాటిని విస్తరించేందుకే గల్లా జయదేవ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రాజకీయాల్లో ఉండి వ్యాపారాలు చూసుకోవడం కష్టమని భావించి ఆయన వ్యాపారాలకే ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయాల్లోకి ఎప్పుడైనా మళ్లీ ఎంట్రీ ఇవ్వవచ్చని, వ్యాపారాలు ఒకసారి దెబ్బతింటే అన్ని రకాలుగా కోలుకోలేకుండా పోతామని ఆయన అంచనా వేసి ఈనిర్ణయం తీసుకున్నారు. ఆయన నిర్ణయంలో వాస్తవాలు చాలా ఉన్నాయనే అనుకోవాలి.కానీ ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా ఆయన పోటీచేయడానికి ఎక్కడా ఖాళీలేదు. గుంటూరు నియోజకవర్గానికి టీడీపీ నేతగా పెమ్మసాని చంద్రశేఖర్ వచ్చారు. ఆయన కూడా వ్యాపారవేత్త. ఎంపీలలోనే అత్యంత సంపన్నుడు కూడా. గుంటూరు జిల్లాకు స్థానికుడు. ఆర్థికంగా బలవంతుడు. ఇక గుంటూరు నియోజకవర్గం మాత్రం గల్లా జయదేవ్ చేతుల్లోకి మళ్లీ రాదన్నది కూడా అంతే వాస్తవం. పెమ్మసానిని కాదని గల్లా జయదేవ్ కు భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇచ్చే అవకాశం అస్సలు ఉండదు. అందుకే ఇక గుంటూరు నియోజకవర్గం గల్లా రాజకీయ డైరీ నుంచి కొట్టి వేయక తప్పదని ఆయనకు అర్థమయింది. అందుకే రాజకీయాలకు దూరంగా ఉన్నారు.పరిస్థితుల్లో గల్లా జయదేవ్ కు 2029 ఎన్నికల్లో ఏ నియోజకవర్గం ఖాళీ లేదు. కూటమి పార్టీలు మళ్లీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండటంతో అన్ని ప్రధానమైన పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీలకు చెందిన నేతలున్నారు. ఇక శాసనసభకు పోటీ చేసే ఆలోచన లేదు. వారి కుటుంబానికి అడ్డాగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో కూడా ఇప్పుడు పులవర్తి నాని ఉన్నారు. పైగా శాసనసభకు పోటీ చేసే ఆలోచనలో గల్లా జయదేవ్ లేరు. ఇక ఏదైనా ఛాన్స్ ఉంటే రాజ్యసభకు మాత్రమే ఆయన వెళ్లాల్సి ఉంటుంది. సామాజికవర్గం పరంగా చూసినా ఇప్పట్లో ఆఅవకాశం లేదన్నది కూడా అంతే నిజం. అందుకే గల్లా కుటుంబానికి రాజకీయానికి దాదాపుగా దూరమయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

## సంపాదకీయం

# మిత్రులు ఎవరు... శత్రువులు ఎవరు

భారత్ పాకిస్థాన్ మధ్య జరిగిన పరిమిత యుద్ధం, ఆపరేషన్ సింధూర్, భారత్‌కు అనేక రాజకీయ, దౌత్యపరమైన సత్యాలను వెల్లడించింది. ఈ యుద్ధం భారత్‌కు తన సన్నిహిత మిత్రులు, దాగి ఉన్న శత్రువుల గురించి స్పష్టమైన అవగాహనను అందించింది. ముఖ్యంగా, భారత్ గతంలో ఆర్థిక, రాజకీయ సహాయం అందించిన టర్కీ, ఈ సంక్షోభంలో పాకిస్థాన్ వైపు చేరడం భారత్‌కు ఒక పెద్ద ఆఘాతంగా పరిగణించబడింది. అదే విధంగా, అజర్‌బైజాన్ కూడా పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం గమనార్హం. ఇది భారత పర్యాటకుల నుంచి గణనీయమైన ఆదాయాన్ని ఆర్జిస్తున్న దేశం. ఈ రెండు దేశాలు భారత ఆర్థిక సహాయాన్ని పొందుతూ పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం భారత దౌత్య విధానాలను పునర్విమర్శించేలా చేసింది. ఈ పరిమిత యుద్ధంలో చైనా పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచినప్పటికీ, దాని వైఖరి భారత్‌కు కొంత ఊరటనిచ్చింది. చైనా పాకిస్థాన్‌కు సరఫరా చేసిన ఆయుధాలు తక్కువ నాణ్యత (ః?గ్రేడ్) కలిగినవిగా ఉన్నాయని తెలిసింది. చైనా వద్ద అత్యాధునిక ఆయుధాలు ఉన్నప్పటికీ, వాటిని పాకిస్థాన్‌కు అందించకపోవడం వెనుక ఒక వ్యూహాత్మక ఆలోచన ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పాకిస్థాన్‌పై చైనాకు పూర్తి నమ్మకం లేకపోవడం, అలాగే అమెరికాతో పాకిస్థాన్ సంబంధాలను దృష్టిలో ఉంచుకుని, తన అత్యాధునిక సాంకేతికత బయటపడకుండా జాగ్రత్తపడిందని అంచనా. ఈ విషయం భారత్‌కు చైనా యొక్క నిజమైన ఉద్దేశాలను అర్థం చేసుకోవడానికి సహాయపడింది, దీని ఫలితంగా పాకిస్థాన్ యొక్క సైనిక సామర్థ్యం భారత్‌కు పెద్ద ముప్పుగా మారలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు అనుకూలంగా ఉంటారని భావించినప్పటికీ, ఈ యుద్ధంలో అమెరికా నిష్పక్షపాత వైఖరి భారత్‌కు కీలకమైన పాఠంగా నిలిచింది. ట్రంప్ పాకిస్థాన్‌కు అందించే ఆర్థిక సహాయంలో కోతలు విధించినప్పటికీ, యుద్ధ సమయంలో రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి సిద్ధపడ్డారు. ఈ వైఖరి భారత్‌కు అమెరికా దౌత్యపరమైన విధానాలను స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. ముఖ్యంగా కీలక సమయాల్లో అమెరికా తన స్వప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నడుచుకుంటుందని తెలిసింది. గతంలో జో బైడెన్ అధ్యక్షత్వంలో పాకిస్థాన్‌కు మరింత మొగ్గు చూపిన నేపథ్యంలో, ట్రంప్ ఈ వైఖరి భారత్‌కు ఊరటనిచ్చినప్పటికీ, అమెరికాపై అతిగా ఆధారపడకూడదనే సందేశాన్ని కూడా ఇచ్చింది. ఇక ఈ యుద్ధంపై జీ7 దేశాలు భారత్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నప్పటికీ, ఈ యుద్ధంలో శాంతి స్థాపనకు పిలుపునివ్వడంతోపాటు నిష్పక్షపాతంగా వ్యవహరించాయి. ఇది భారత్‌కు అంతర్జాతీయ రాజకీయాల్లో సమతుల్యతను అర్థం చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. అయితే, ఒక సానుకూల అంశం ఏమిటంటే, ఏ ప్రముఖ ముస్లిం దేశం కూడా పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వలేదు. గత దశాబ్దంగా ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన విదేశీ యాత్రలు. దౌత్యపరమైన విధానాలు ఈ విషయంలో కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలతో భారత్ బలమైన సంబంధాలు ఈ సంక్షోభంలో పాకిస్థాన్‌ను ఒంటరిగా నిలబెట్టడంలో సహాయపడ్డాయి. ఈ పరిమిత యుద్ధం ద్వారా పాకిస్థాన్ సైనిక సామర్థ్యం, రాజకీయ వ్యూహాల గురించి ప్రపంచానికి స్పష్టమైన చిత్రం అందింది. 'సరుకు తక్కువ, చప్పుడు ఎక్కువ' అనే సామెత పాకిస్థాన్‌కు సరిగ్గా సరిపోతుందని ఈ యుద్ధం నిరూపించింది. యుద్ధ సమయంలో పాకిస్థాన్ ప్రచార యంత్రాంగం అతిశయోక్తి కథనాలను వ్యాప్తి చేసినప్పటికీ, దాని సైనిక చర్యలు భారత్‌కు తీవ్రమైన నష్టం కలిగించలేకపోయాయి. ఈ యుద్ధం పాకిస్థాన్ ఆర్థిక బలహీనతలను, సైనిక పరిమితులను, అంతర్జాతీయ ఒంటరితనాన్ని బహిర్గతం చేసింది. ఈ పరిణామాలు భారత్‌కు భవిష్యత్తులో పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో మరింత దృఢమైన వైఖరిని అవలంబించే అవకాశాన్ని ఇచ్చాయి యుద్ధం భారత్‌కు అనేక పాఠాలను నేర్పించింది. ముఖ్యంగా, దౌత్యపరమైన సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రక్షణ సామర్థ్యాలను మెరుగుపరచడం, అంతర్జాతీయ సమాజంలో తన ప్రభావాన్ని పెంచడం అవసరమని స్పష్టమైంది. భవిష్యత్తులో పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించినా లేదా సరిహద్దు ఉద్రిక్తతలను సృష్టించినా, భారత్ దృఢమైన సైనిక, దౌత్యపరమైన చర్యలతో స్పందించేందుకు సిద్ధంగా ఉంది. ఈ యుద్ధం భారత్‌కు తన శక్తిని ప్రదర్శించే అవకాశాన్ని ఇచ్చింది, అదే సమయంలో అంతర్జాతీయ రాజకీయాల్లో సమతుల్యతను నేర్చుకునే అవకాశాన్ని కూడా అందించింది.


# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?



పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేపం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృధా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం. అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి. తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు. ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి. మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారు.

పిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు. తాము చేసే వృత్తిని మరింత నాణ్యంగా చేయడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా ఇతర దేశాలతో పోటీ పడాలన్నా సైన్సు అవసరాన్ని గుర్తిస్తారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌ను ఆలంబనంగా చేసుకుని తన జీవిత ప్రయాణం సాగిస్తారు. నిజమైన దేశభక్తులుగా ఎదుగుతారు. పుస్తకాలు చదివే అలవాటున్న వ్యక్తులు ఒత్తిడి నుండి ఒంటరితనం నుండి బయటపడతారు. పుస్తకం స్నేహితుడి లాంటిది. ఒక తోడు. మనకు మంచీ చెడుల గురించి చెబుతుంది. గతించిన వారంతా పుస్తకాల ద్వారా మనతో మాట్లాడుతూనే ఉంటారు. మానవీయతతో మంచి మనుషులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి. పసితనం నుండి పుస్తకాలు చదవడం అలవాటు చేయాలి. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల కోసం వారి సొంత లైబ్రరీ ఏర్పాటు చేసుకొనేలా సహాయపడాలి. భారతీయ సమాజం శాస్త్రీయ సమాజంగా ఎదగాలి.

# అరుదైన గొప్ప సినిమా 'ఫూలే'



'ఫూలే' అరుదైన గొప్ప చిత్రం. సెన్సార్ వారు మోకాలడ్డినా, పరిమిత థియేటర్లు లభించినా ఆ సినిమా విజయయాత్రను అడ్డుకోవడం అసాధ్యం. చరిత్రను కలుషితం చేసే, వక్రీకరించే సినిమాల పరం పర సాగుతున్న దశలో 'ఫూలే' గొప్ప ఉపశమనం. కాచిగూడ చౌరస్తాలోని ఐనాక్స్‌లో సినిమా చూసినప్పుడు నాకు ఒక సంతోషదాయక అనుభవం ఎదురైంది. సినిమా ముగిసి దర్శకుడు అనంత్ మహాదేవన్ పేరు తెరపై కనబడగానే ప్రేక్షకులు చప్పట్లు చరిచారు. హీరో ప్రవేశానికి, అతని స్టంట్లకు చప్పట్లు కొట్టొచ్చు. కాని సినిమాను ఆసాంతం నిశ్శబ్దంగా చూసిన ప్రేక్షకులు ముగింపులో చప్పట్లు చరచడం చాలా అరుదు. అలాంటి అరుదైన స్పందనకు కారణం ఫూలే దంపతుల పోరాటం. ఆ పోరాటాన్ని చక్కగా తెరకెక్కించింది, అనంత్ మహదేవన్, ఆయన టీమ్. 'మహాత్మా ఫూలే' పేర 1954లో మరాఠీలో ఒక బ్లాక్ అండ్ వైట్ చిత్రం విడుదలైంది. దాన్ని హిందీలోకి కూడా డబ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేదర్కర్ చేసిన రచన ఆధారంగా, ప్రహ్లాద్ కేశవ్ అత్రే దర్శకత్వంలో ఆ చిత్రాన్ని నిర్మించారు. 1955లో ఆ మరాఠీ చిత్రానికి రెండవ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో రజత పథకం లభించింది. తెలుగులో ఇప్పటిదాకా ఫూలేపై ఒక చిత్రం కూడా రాలేదు. చిత్రాల మాట అలా ఉంచి, ఫూలే రచనలు కూడా వందేళ్లు దాటాకే తెలుగు పాఠకులకు అందుబాటు లోకి వచ్చాయి. మరాఠీ సినిమా 'మహాత్మా ఫూలే కు' నేటి 'ఫూలే' చిత్రానికి ఒక తేడా కన్పిస్తుంది. సినిమా పేరుతోనే ఆ తేడా స్ఫురిస్తుంది. మరాఠీ చిత్రంలో జోతిరావుది ప్రధానపాత్ర. నేటి 'ఫూలే' చిత్రంలో దంపతులిద్దరిదీ సమాన భాగస్వామ్యం. నిజానికి సావిత్రిబాయికి రవ్వంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. అనంత్ మహదేవన్ స్త్రీ విద్య పట్ల ఫూలే దంపతుల దృఢనిశ్చయాన్ని, తెగువను చక్కగా చూపారు. జోతిరావు ఫూలే 1890లో మరణించారు. దానికి ముందే పక్షవాతం వల్ల ఆయన కుడికాలు, కుడిచేయి చచ్చుబడ్డాయి. ఆదశ నుండి తాను చనిపోయే దాక సావిత్రి బాయి సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టారు. 1887లో సావిత్రిబాయి చనిపోయారు. ఆమె కవయిత్రి కూడా. భర్త ఆశయాలను ఆమె పాటలుగా రాయడమే గాదు. కళాకారుల బృందాలను నియమించి మహారాష్ట్ర అంతటా పాడించారు. 19వ శతాబ్దంలో మహిళలు ఇంటి నుండి బయటికి అడుగుపెట్టడమే పాపంగా భావించే వారు ఆ రోజుల్లో సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా చూపిన ధైర్యం అసమానం. మహిళల అణిచివేత హిందువుల్లోనే కాదు ముస్లింల్లో కూడా ఉందని, మతపెద్దలు ఆచరణలో ఖురాన్ బోధనలను వక్రీకరిస్తున్నారని చూపెట్టడంలో దర్శకు డు మెలుకువ చూపాడు. ఫూలే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామి కాలేదన్న విమర్శకు కూడా దర్శకుడు తగిన విధంగా సమాధానం ఇచ్చాడు. విద్య విషయంలో సైతం బ్రిటిష్ పాలకుల చిత్తశుద్ధిపై ఫూలేకు పెద్ద నమ్మకం లేవు. వారు భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చారని సినిమాలో చాలాసార్లు ఫూలే చేత చెప్పించారు. అయితే తన మొదటి పుస్తకం గులాంగిరి రాసేనాటికి సామ్రాజ్యవాదుల ఎత్తుగడల పట్ల ఆయనకు అంత స్పష్టమైన అవగాహన ఉన్నట్లు అనిపించదు. విద్యారంగంలో చేపట్టాల్సిన మార్పుల పై హంటర్ కమిషన్‌కు తాను సమర్పించిన నివేదికను బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోదు. ఆ సందర్భంగా ఫూలే బ్రిటిష్ పాలకులపై విమర్శలు కురిపిస్తాడు. వందేళ్లుగా నెలకొన్న బ్రిటిష్ దాస్యం కంటే ఎన్నో వందల ఏళ్ల ముందు నుండి నెలకొన్న శూద్రుల దాస్యంపై తాను పోరాడుతున్నాని ఫూలే చెప్తారు. ఫూలేను నాస్తికుడని చెప్పలేము. అదే మాట సావిత్రిబాయి చేత చెప్పిస్తాడు దర్శకుడు. "గులాంగిరి" ముగింపులో ఫూలే ఈ ప్రశ్నను తానే లేవనెత్తుతారు. సర్వశక్తిమంతుడు, దయామయుడైన భగవంతుడు ఎందుకు ఇంత అసమానతలతో కూడిన ప్రపంచాన్ని సృష్టించాడన్న ప్రశ్నకు, తాను ఇప్పుడు జవాబు చెప్పలేనంటూ ఫూలే పుస్తకం ముగించారు. అయితే దేవుడికి భక్తుడికి మధ్య బ్రాహ్మణుడు ఎందుకు? అన్న ప్రశ్న మాత్రం లేవనెత్తారు.

ఫూలే ఆంగ్లేయుల ఏజెంట్ అని, శూద్రులకు ఆంగ్లభాష నేర్పించి సంస్కృతానికి ప్రమాదం తెచ్చి పెడుతున్నారని బ్రాహ్మణులు వాపోతారు ఒక సన్నివేశంలో సావిత్రిబాయి ఎవరైనా డాక్టర్, ఇంజనీర్ కావాలంటే సంస్కృత భాషతో సాధ్యమౌతుందా అని ప్రశ్నిస్తుంది. జోతిబా సంస్కృత భాషను పరాయిభాషగా భావించాడు. సాధారణ జనం మాట్లాడుకునే భాషలోను అదే పద్ధతిలోనే రాయాలనీ చెప్పారు. తన పేరును రాసినప్పుడు 'జో' కు 'య' ఒత్తును తొలగించారు. సాధారణ ప్రజలు 'జో' కు 'య' ఒత్తు జోడించి పలుక లేరు. వారు జోతి అనే పిలుస్తారు. కనుక తన పేరు నుండి 'య' ఒత్తును తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇంగ్లీషులో సింపుల్ గా 'జెఓటిఐ' అని రాసుకున్నారు. అలా చూస్తే తెలుగులో వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆద్యుడు గిడుగు రామ్మూర్తి, కాగా మరాఠీలో ఆ పని ఆయనకంటే ముందే ఫూలే చేపట్టారు. పురోహితుడు లేకుండా జరిగే పెళ్లిపై బ్రాహ్మణులు భౌతిక దాడి చేస్తారు. కోర్టుకెక్కుతారు. హిందూ ధర్మ శాస్త్రాలకు భిన్నంగా జరిగే పెళ్లి పెళ్లే కాదని వాదిస్తారు. చివరికి అలాంటి పెళ్లిళ్ల వల్ల తమకు చేరాల్సిన డబ్బు చేరడం లేదని, సాంప్రదాయం ప్రకారం ఆ డబ్బునయినా ఇప్పించమని న్యాయస్థానాన్ని అడుగుతారు. ఫూలే జోక్యం చేసుకొని పిటీషన్‌దారు న్యాయవాదిని "మీరు రోజూ గడ్డం చేసుకుంటారు. గడ్డం మీరే చేసు కున్నారు సరే, ఆ డబ్బు సాంప్రదాయం ప్రకారం క్షురకులకు ఇస్తున్నారా?" అని ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్న విన్న న్యాయమూర్తి కేసు కొట్టేస్తాడు. బ్రాహ్మణుల తరపు వాదనలు అపహాస్యంగా ఉన్నాయని వ్యాఖ్యానిస్తారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చిన వారిని ఇప్పుడు దళితులని అంటున్నారు. ఫూలే తన రచనల్లో శూద్రులు, అతిశూద్రులు అన్నారు. సినిమాలో మాత్రం సావిత్రిబాయి సోదరులందరూ దళితులే అని అన్నట్లు చెప్పారు. దళితులు అన్న పదం షెడ్యూల్డ్ కులాల వారికి స్థిరపడక ముందు ఆధునిక భారతదేశంలో దళితులు అన్న పదంపై గందరగోళం ఉండేవి. అంబేద్కర్ అనుయాయులమని చెప్పుకునేవారు తరచూ ఒక గందరగోళాన్ని ప్రదర్శిస్తుంటారు. అంబేద్కర్‌ను దళితుల నాయకుడిగా, ఫూలేను వెనుకబడిన కులాల నాయకుడిగా చూపెడ్తారు. అది వాస్తవ విరుద్ధ భావన. ఫూలే సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, ఇతర వెనుకబడిన వర్గాలు వేర్వేరు అన్న భావన ఆయన రచనల్లో, ఉద్యమంలో కనిపించదు. సినిమాలోనూ ఆ జాగ్రత్త తీసుకున్నారు. 'గులాంగిరి'లో ఫూలే భారతీయులను రెండే తరగతులుగా ప్రతిపాదిస్తారు. ఒకటి బ్రాహ్మణులు కాగా, రెండవ వారు క్షత్రియులని అంటారు. ఆర్యులైన బ్రాహ్మణులు, బయటి నుండి వచ్చిన వారు. బ్రాహ్మణులు కాని వారంతా క్షత్రియులు దేశ మూలవాసులు అని విశ్లేషిస్తారు. శవాలను పూడ్చడం దక్కన్ సంస్కృతి. తగలబెట్టడం ఆర్యుల ఆచారమని చెప్పారు. ఈ సినిమా గురించి సాధారణ ప్రేక్షకుడికి చెప్తే నటీనటులు ఎవరు? హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? అని అడుగుతున్నారు. ఈ సినిమాలో గోవిందరావు ఫూలే పాత్రను మినహాయిస్తే పాపులర్ నటీనటులు ఎవరూ లేరు. వందల కోట్లు హీరోకు పారితోషకంగా చెల్లిస్తే ఇక సినిమాకు మిగిలేదేముంది మట్టి తప్ప. బడా కార్పొరేట్ కంపెనీలు ఈ రోజుల్లో సినిమాలు నిర్మిస్తున్నాయి, ప్రదర్శిస్తున్నాయి. ఆ సినిమాలకు ఆశించిన లాభాలు రాకపోయినా ప్రజలను నిద్రపుచ్చడంలో, మతపర భావోద్వేగాలు రెచ్చగొట్ట డంలో మాత్రం అలాంటి సినిమాలు చాపకింద నీరులాంటి పాత్ర పోషిస్తున్నాయి. కార్పొరేట్లకు అంతకంటే కావాల్సింది ఏముంది. సినిమా ముగింపులో భారతీయులు భావోద్వేగాలకు ఎంతగా లోనవుతారో జోతిబా చేత చెప్పించారు. ఈ దేశంలో కులం, మతం పేరుతో జనాన్ని రెచ్చగొట్టడం చాలా సులభం, అ పనే ఇప్పుడు జరుగుతుంది. భవిష్యత్‌లోనూ జరుగుతుంది అంటూ జోతిబా చెప్పినప్పుడు కూడా థియేటర్‌లో కాసిన్ని చప్పట్లయినా వినిపించడం శుభసూచకం, ఆశావాహం.

# ప్రాణాలైనా అర్పిస్తాం గానీ మామారిక గ్రామాన్ని అదానీకి అప్పగించొద్దు..

**ఆర్డీవో ని కలిసిన పోరాట కమిటీ నాయకులు**

**వేపాడ మండలం, ప్రజాకాంక్షను ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** అధికారులు గిరిజన పక్షాన ఉండి గిరిజనులను గిరిజనులకు మేలు చేయాలని కోరిన ఏపీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఆర్డిఓ ప్రమీల గాంధీని కలిసి మారిక గ్రామ యువకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు .వేపాడ మండలం మారిక గ్రామంలో భూసేకరణ , సామాజిక అధ్యయనం కోసం కలెక్టర్ ఆదేశా వేపాడ ఎమ్మార్వో నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో మా మారిక గిరిజన కుటుంబాల అందరము ఏకమై మా భూములను మా గ్రామాన్ని ఎటువంటి భూసేకరణ చేయవద్దని, సామాజిక అధ్యయనం కూడా చేయవద్దని మేమందరము వ్యతిరేకిస్తున్నాము. మా గ్రామం మొత్తాన్ని భూసేకరణ చేసే నిమిత్తం ఏప్రిల్ 24 న ఎమ్మార్వో కార్యాలయంలో నోటిఫికేషన్ జారీ చేసిన దరిమిలా మా గ్రామంలో ఉన్న గిరిజనులందరము భయాందోళనలతో ఉన్నాము మేమందరము గిరిజన కుటుంబాలకు చెందిన వారము మా తాత తండ్రుల నుంచి ప్రకృతి మీద, గిరిజన ఉత్పత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నాము నాకు ఎటువంటి ప్రభుత్వ సహాయం అందక పోయిన ప్రకృతి వనరులతోనే సహవాసం చేస్తూ జీవిస్తున్నాము మా గ్రామంలో మా భూముల్లో ఆదానికి చెందిన హైడ్రో పవర్ ప్రాజెక్టు రైవాడ ఓపెన్ లూప్ పంపుడు స్టోరేజ్ కి (గుజరాత్ కంపెనీకి చెందిన ) ప్రైవేట్ కంపెనీకి మా భూములను ధారాధత్వం చేస్తే



మేము అంగీకరించేది లేదు మా మారిక కొండపై ఉన్న పచ్చని పంట పొలాలు, పర్యావరణం దెబ్బతినే ప్రమాదం ఉంది జరాయితి భూములు ఎకరాలు 213.8 కాకుండా అటవీ హక్కులు చట్టంతో పొందిన పట్టా భూముల్లోనూ, ఇతర అటవీ భూముల్లోనూ గిరిజన సాంప్రదాయ వనరులతోనూ, అటవీ ఉత్పత్తులతోనూ నేటి వరకు జీవనోపాధి సాగిస్తున్నాం మా మానాన్న మేము బతుకుతున్నా,,, అధికారులు ప్రభుత్వం సహాయం చేయకపోగా, మా భూములను ప్రైవేటు కంపెనీకి ధారాధత్వం చేయడానికి ప్రభుత్వం అధికారులు చేసిన నిర్ణయాన్ని ఖండిస్తున్నాము కావున అధికారులు, ప్రభుత్వం మా భూములను భూసేకరణ చేసి ఆదానికి అప్పగించే ప్రయత్నాలు గానీ, సామాజిక అధ్యయనం గాని చేయవద్దని మేమందరం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాము ప్రాణాలైనా అర్పిస్తాం గానీ మాభూమి ఇచ్చేందుకు అంగీకరించం కావున జిల్లా అధికారులు ప్రభుత్వం గిరిజనుల పట్ల సానుభూతితో మా భూములను ప్రైవేటు కంపెనీకి అప్పగించే ప్రయత్నాలను వెనక్కి తీసుకోవాలని కోరుచున్నాము

# లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస చే వృధాశ్రమానికి చేయూత

**మే 12,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి భవానినగర్ నందు గల ఆధరణ వృద్ధాశ్రమం నకు లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఏ ఆసరాలేని వృద్ధులకు ఒక నెల సరిపడ టీ పాకెట్స్ , చక్కర , ఉద్దిపప్పు మొదలైన రూ .15,000/- విలువగల వంటసరుకులను వృద్ధాశ్రమం నిర్వాహకురాలు వసంతమ్మ కు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఏ ఆసరాలేని వృద్ధులను చేరదీసి వారికి సేవలు చేయడం చాల గొప్పతనం అని, అలాంటి వారికీ లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ఆధ్వర్యంలో చేయూతను అందివ్వడం చాల ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆ తరువాత లయన్స్ క్లబ్ సభ్యురాలు శాంతి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ లో భాగంగా సేవలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆవుల ఈశ్వర్ రెడ్డి, శాంతి నాడార్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ మెట్రోలజి దినోత్సవ వేడుకలు

**మే 12,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లీగల్ మెట్రోలాజీ (తూనికలు మరియు కొలతలు) శాఖ ప్రపంచ మెట్రోలజి దినోత్సవ వేడుకల్లో భాగంగా కన్స్యూమర్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం తిరుచానూరులో గల ఆర్యవైశ్య నిత్యాన్నదాన సమాజం నందు శ్రీ పద్మావతి జెనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు నుండి విచ్చేసిన గోపి కృష్ణ రెడ్డి వర్తకులు పాటించాల్సిన ప్రమాణాలు, వినియోగ దారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకుని దానికి పలు సూచనలు చేశారు. ఈనెల 8వ తేదీ నుండి 20 వ తేదీ వరకు తిరుపతి లో గల అన్ని వర్తక సంఘాలతో, వినియోగదారు సంఘాలతో అవగాహన సదస్సులు నిర్వహించ నున్నట్టు తెలిపారు. వినియోగదారులు ఏదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు 1967 కు కాల్ చేసి తమకు జరిగిన ఇబ్బంది గురించి సమాచారం చేర వేసిన వెంటనే దర్యాప్తు చెప్పటి దుకాణ దారుల పై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్



జి.వి.సుబ్బారెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ యన్.స్వామి, ఇన్స్పెక్టర్ జి.ప్రసాద్, వర్తక సంఘం సభ్యులు సతీష్, రాఘవేంద్ర, మహేష్, అభిషేక్ పారీక్, భరత్ దేవాసి,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రహదారిని ఆనుకొని వేసిన గేటుపై విచారణ చేస్తాం

**మే.12. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ వి.శంకర్ ..** అనంతగిరి మండలం టోకూరు పంచాయతి పరిధిలోని అరకు-విశాఖ ప్రధాన రహదారిని అనుకోని దొరగూడ, బగ్మారవలస గ్రామాలకు కలుపుకొంటూ జాతీయ ఉపాధి హామీపథకంలోని 2024 లోని రూ. 8లక్షలతో నిర్మించిన ఫార్మేషన్ రోడ్డును ఓ రియల్ ఎస్టేట్ వ్యాపార ఆక్రమించి గేట్ ను ఏర్పాటు చేయడంపై టీడీపీ నాయకులు సోమవారం తాసిల్దార్ ఫిర్యాదు చేయడంతో విచారణ చేస్తామని ఆయన చెప్పారు.. దొరగుడా బగ్మాలవలస గ్రామ ప్రజలకు అవసరం నిమిత్తం ఏర్పాటు చేసిన. ఈ రోడ్డును ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పూర్తిగా ఆక్రమించి ఆ రోడ్డులో గేట్లు ఏర్పాటు చేసుకొని లోపల పెద్ద పెద్ద భవనాలను అలాగే కాటేజీలను నిర్మించడానికి పెద్ద యంత్రాలతో కూలీలతో పనులు చేయిస్తున్నారు. అలాగే పని జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఎటువంటి కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకపోవడం పలు విమర్శలకు దారి ఇస్తుంది. పని ప్రదేశంలో ఎటువంటి ప్రమాదాలు జరిగిన కనీసం ప్రథమ చికిత్స అందించడానికి కూడా ఎటువంటి మెడికల్ కిట్లు లేకపోవడంతో ఆచార్యాన్ని గురిచేస్తుంది.మండలంలో పలు ప్రాంతాల్లో ఇలాగే రియల్ ఎస్టేట్ ల ఆధీనంలో చాలా పనులు జరుగుతున్నాయని.వాటికి సగానికి సగంగా అనుమతులు లేవని అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు పనులు జరుగుతున్నాయని.తెలుగుదేశం పార్టీ



నాయకులు మండల తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు, ఇదే విషయంపై పాత్రికేయ బృందం మండల తాసిల్దార్ కు మాణిక్యం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ విషయంపై పూర్తి సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## ఉపాధి హామీ లేక అమానవీయ హామీ? కూలీలను ఎండలో కరిపించే నిర్దాక్షిణ్య ప్రభుత్వం..

**శృంగవరపుకోట మండలం, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** గోపాలపల్లి ప్రభుత్వం "ఉపాధి హామీ" అనే పెద్ద పేరుతో కూలీలను ఎండలో కరిపించే క్రూరమైన నాటకం చేస్తోంది. ఈ పథకం పేదలకు రక్షణ కల్పించాలనేది కేవలం డబ్బు దోపిడీకి ముసుగు. ఛాయా పందిరి లేదు, నీరు లేదు, టాయిలెట్ లేదు కానీ హాజరు నమోదుకు గంటల తరబడి ఎండలో నిలిచే బలవంతం ఉంది "జియో-ట్యాగింగ్" అనే బహిరంగ హింసకు ప్రభుత్వమే హారీక్! డిజిటల్ ఇండియా అంటే ఇదేనా?కూలీల ఆరోగ్యం, గౌరవం ఏమైనా ప్రభుత్వ అధికారులకు పనికిరావు వారికి కావలసింది కేవలం ఫోటో ఆప్స్, డేటా అప్లోడ్స్ ప్రభుత్వం ఎక్కడ ఉంది. ఈ పథకంపై కోట్లకు బడ్జెట్ కేటాయిస్తే, కూలీలకు ఒక్క ఛత్రి కూడా ఎందుకు లేదు మంత్రులు, అధికారులు ఎయిర్ కండీషన్డ్ కార్యాలయాల్లో కూర్చొని, పేదల బాధలు ప్రభుత్వం చెవి తగిలించాలి. హాజరు ప్రదేశంలో వెంటనే ఛాయా పందిరులు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలి. జియో-ట్యాగింగ్ విధానాన్ని రద్దు చేయాలి.మొబైల్ ఎప్ ద్వారా హాజరు నమోదుకు అనుమతించాలి. ఈ అమానవీయ పరిస్థితులకు కారణమైన అధికారులపై చర్య తీసుకోవాలి. ఉపాధి హామీ కాదు - ఇది పేదలను ఎండలో కరిపించే ప్రభుత్వ హింస..





## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నర్సుల దినోత్సవం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** నర్సు లు నిస్వార్థ అంకితభావం, రోగులకు అందించే అత్యున్నతమైన సేవను గుర్తిస్తూ నర్సుల దినోత్సవం సందర్భంగా వారి కృషిని గౌరవించడం మన బాధ్యత అంటూ సోమవారం పామిడి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మేము ఈ వృత్తిలో కొనసాగుతున్నామని, మమ్మల్ని ఎవరు గౌరవించడం కాదు కదా కనీసం గుర్తించాలేదు. నేడు పామిడి జనసేన పార్టీ ఆధ్వర్యంలో మమ్మల్ని గుర్తించి గౌరవించడం చాలా సంతోషకరంగా ఉందని, జీవితాంతం మీరు మా పట్ల చూపిన గౌరవం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శరత్ ,ప్రధాన కార్యదర్శులు జగదీష్,షేక్షావలి, జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము,కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్,సూర్య, కాజావలి అంజి,రాజు,

## డాలర్స్ దివాకర్ రెడ్డి అభిమానుల సంబరాలు





**మే 12,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** పార్టీ కోసం కష్టపడే వారిని ఆదుకోవడంలో టిడిపి ఎప్పుడు ముందంజలో ఉంటుందని మరొకసారి రుజువైందని ఐ టి డి పి తిరుచానూరు అధ్యక్షులు, పదో వార్డ్ మెంబర్ రమేష్ పేర్కొన్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ప్రకటించిన విషయం విధితమే ఈ క్రమంలో తుడా చైర్మన్ గా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి పదవి చేపట్టిన నేపథ్యంలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున విశేష కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఐటీడీపీ తిరుచానూరు అధ్యక్షుడు, దామినేడు పదో వార్డ్ మెంబర్ రమేష్ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద 1116 కొబ్బరికాయలను కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు.అలాగే రుయా ఆసుపత్రి వద్ద, దామినేడు ఇందిరమ్మ గృహ సముదాయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే తమ నాయకుడు డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా చైర్మన్ గా అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సుమారు 600 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కొండయ్య, డాలర్ గ్రూప్స్ సూపర్వైజర్ సోము,శేషు, వేణు,రాజు,గిరీష్,మెగనాథ్,విజయ్, ఆర్జె యూత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పునః వ్యవస్థీకరణ బదిలీల విధానం అస్తవ్యస్తం





ప్రభుత్వ తీరు మారకపోతే 15 న విద్యా భవన్ ముట్టడి
డీఈఓ కార్యాలయం వద్ద ధర్నాలో యుటిఎఫ్ నేతల హెచ్చరిక

**బద్వేల్ మే 12 (ప్రజా జ్యోతి న్యూస్)** పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునః వ్యవస్థీకరణ, బదిలీల, పదోన్నతుల ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారైందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు ఆరోపించారు. పాఠశాల పునః వ్యవస్థీకరణ, బదిలీలు, పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నేతలు బి.లక్ష్మీరాజా, మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగిస్తామని కూటమి నేతలు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరించారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను విస్మరించడం తగదన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జీవోను రద్దుచేసి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని పదేపదే హామీలు గుప్పించిన పాలకులు, జీవోను బేషరతుగా రద్దు చేయకుండా మీనవేషాలు లెక్కిస్తున్నారన్నారు. బదిలీల చట్టాన్ని రూపొందించి ఉపాధ్యాయులకు పారదర్శకంగా బదిలీలు నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వం, బదిలీల చట్టాన్ని ప్రహసనంగా మార్చి వేసిందని ఆరోపించారు. బదిలీల చట్ట రూపకల్పనకు, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చర్చించడానికి ప్రతి శుక్రవారం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించినప్పటికీ, ఉపాధ్యాయ సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకోకుండా విద్యాశాఖ ఏకపక్ష ధోరణితో వ్యవహరించడం తగదన్నారు. ఏకపక్షంగా విద్యాశాఖ చేపడుతున్న పాఠశాల పునః వ్యవస్థీకరణ బదిలీల, పదోన్నతుల విధానాలపై ఉపాధ్యాయులలో తీవ్ర ఆందోళన నెలకొని ఉందన్నారు. జీవో 117 ను పూర్తిగా రద్దు చేసి దాని స్థానంలోనే నూతన జీవో విడుదల చేసి దాని ఆధారంగా మాత్రమే పాఠశాలను పునః వ్యవస్థీకరించాల్సి ఉండగా విద్యాశాఖ అందుకు భిన్నంగా వ్యవహరించడం సరికాదన్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు ఆహ్వానించదగ్గ పరిణామమే అయినప్పటికీ, ఆ పేరుతో ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసి, ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేయడం దారుణమన్నారు. అన్ని మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో ఐదు తరగతులు బోధించడానికి ఐదు గురు ఉపాధ్యాయులను నియమించాలని, విద్యార్థుల సంఖ్య 75కు మించితే పి.ఎస్.హె.చ్ఎం పోస్టును అదనంగా కేటాయించాలని, విద్యార్థుల సంఖ్య 121 మించితే 6వ ఎస్జీటి ని, ఆపైన ప్రతి 30 మందికి ఒక ఎస్జీటీని కేటాయించాలని ఉపాధ్యాయ సంఘాలు చేసిన సూచనను పరిగణలోకి తీసుకోలేదన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలలో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాల్సి ఉందన్నారు. సర్ప్లస్ అయిన స్కూల్ అసిస్టెంట్ లను మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించాలనుకోవడం సరి కాదని, వారి స్థాయిని దిగజార్చడం తగదన్నారు. పాఠశాల సహాయకులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోనే బోధకులుగా నియమించాలన్నారు. ఉన్నత పాఠశాలలో తరగతి రోల్ 45 కు మించినప్పుడు రెండవ సెక్షన్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సూచనను సైతం పట్టించుకోలేదన్నారు. జిల్లాలో ప్రమోషన్ సీనియార్టీకి సంబంధించిన పలు సమస్యలు ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని ఆరోపించారు. సీనియారిటీ సమస్యలు పరిష్కరించిన తరువాతే పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలన్నారు. ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియాన్ని కొనసాగించాలని, ఎస్జీటిలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని, జీవో 610 ద్వారా వచ్చిన ఉపాధ్యాయుల సీనియార్టీకి రక్షణ కల్పించాలని, మున్సిపల్ పాఠశాలలో అప్గ్రేడేషన్ ప్రక్రియ సత్వరమే చేపట్టి ప్రమోషన్లు కల్పించాలని, మైనర్ మీడియా పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లను యధావిధిగా కొనసాగించాలని, దివ్యాంగులైన ఉపాధ్యాయులకు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని, స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్) పోస్టుల్లో గౌరవ హైకోర్టు తీర్పు అమలు చేసిన తర్వాత మిగిలిన పోస్టులలో భాషోపాధ్యాయులు లభ్యం కానప్పుడు అర్హులైన ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, బదిలీల జీవోలు తక్షణమే విడుదల చేసి వేసవి సెలవులలోనే బదిలీలను నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఈ నెల 15వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టి విద్యా భవన్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యద ర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, పి.మురళీకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, డి.రూతు ఆరోగ్య మేరి, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా ఇన్చార్జి జి.గోపీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.చంద్రశేఖర్, ఎస్.దేవానందం, ఎ.డి.దేవ దత్తం, రామకేశవ, గురు మోహన్, ఈశ్వర రావు, సురేష్ కుమార్, నాగిరెడ్డి, ఎంవిఎస్ రాజు, శివకుమార్ రాజు, శివ శంకర్,చెన్నకేశవులు, సుబ్బారెడ్డి, కిరణ్ కుమార్, చెన్నయ్య, జావిద్, శ్రీనివాసాచారి, శ్రీనివాసులు, విశ్వనాథ్ కడప నగర అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు కరీముల్లా, హిఫాజతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# వీరజవాన్ మురళినాయక్ కుటుంబాన్ని పరామర్శించిన విజయ జ్యోతి






**బద్వేల్ మే 12 (ప్రజా జ్యోతి న్యూస్)** వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలంలోని కల్లి తాండా గ్రామానికి వెళ్లి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మురళి నాయక్ తండ్రి శ్రీ రాం నాయక్, తల్లి జ్యోతి భాయిని ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. తరువాత, కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీమతి విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తం 50,000/- నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచిపోలేనివారని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యస్వీయూ ఫిజిక్స్ విద్యార్థికి విదేశాల్లో పరిశోధనకు అవకాశం - వీసీ, రిజిస్ట్రార్



**మే 12,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఫిజిక్స్ విభాగంలో పీజీ పూర్తి చేసిన సిహెచ్. బ్రహ్మారెడ్డికి విదేశాల్లో పరిశోధన చేయడానికి అవకాశం లభించింది. ఈ పరిశోధన సమయంలో నెలకు లక్ష రూపాయలు స్కాలర్షిప్ ఆయన అందుకోనున్నారు. కొరియాలోని పూసన్ నేషనల్ యూనివర్సిటీలోని కెమికల్ మెటీరియల్స్ డిపార్ట్మెంట్లో ఈ విద్యార్థి పరిశోధన చేయనున్నారు. ఈ సందర్భంగా యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, భౌతికశాస్త్రం విభాగాధిపతి ఆచార్య దేవప్రసాదరాజు విద్యార్థిని అభినందించారు.

## జవహర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నామా.సురేంద్ర కుమార్



**తాళ్లపూడిమండలం, మే12, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కె.ఎస్. జవహర్ ను తిరువూరులోని ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నుండి కొవ్వూరు నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించి అభివృద్ధి పథంలో నడిపిన ఆయనకు ఈపదవి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పార్టీకి కోసం కష్టపడినవారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉందనడానికి ఇది ఒక ఉదాహరణ అని అన్నారు భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని కోరుకుంటున్నానని తెలిపారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి ధన్యవాదాలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కరుణాకర్,శ్రీధర్ ఉన్నారు

## రాష్ట్ర ఏపీసిఓబి చైర్మన్‌గా నియమితులైన గన్ని వీరాంజనేయులుకు... శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు..



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 13** ఏలూరు డిసిసిబి చైర్మన్ మరియు రాష్ట్ర ఏపీ సి ఓ బి చైర్మన్ గా నియమితులైన ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని. వీరాంజనేయులుని, భీమడోలు క్యాంపు కార్యాలయంలో ఐటిడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు శావిలి. సుభాష్ చంద్రబోస్, ఏలూరు జిల్లా టి ఏ సి మెంబర్ షేక్ సుభానీ, కొయ్యలగూడెం మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు ఉప్పాటి. వెంకట్రావు, రామాంజపురం గ్రామ పార్టీ అధ్యక్షులు యరమల. రాజు, పరిమి. సాయి,తొమ్మిదేళ్ల. శ్రీనివాస్, గన్నిన. సురేంద్రనాథ్ చౌదరి పోలవరం నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం మరియు సాల్వాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్ అందజేసిన... తెలుగుదేశం పార్టీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి..




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 13** క్రీడలను ప్రోత్సహించి యువతకు చేయూతనివ్వాలని పోలవరం తెలుగుదేశం పార్టీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. సోమవారం ఆమె స్వగృహంలో జంగారెడ్డిగూడెం మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ శ్రీరాంపురం గ్రామానికి చెందిన క్రికెట్ జట్టుకు కిట్ అందజేశారు. అనంతరం కొవ్వాసు. జగదీశ్వరి, మాట్లాడుతూ యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామంతో పాటు నియోజకవర్గానికి వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో ఈదురు గాలులు తో భారీ వర్షం



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 12** పోలవరం మండలంలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు చిర్రెత్తించిన ఎండ వాతావరణం అకస్మాత్తుగా మారి చల్లని గాలులు వీచాయి. అనంతరం ఈదురు గాలులతో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షానికి పోలవరం మండల కేంద్రంలో బెస్తవీధి, కమ్మరగూడెం, బాపూజీ కాలనీ,కొత్తపేట, నూతన గూడెం, కృష్ణారావు పేట ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగి వీధులు జలమయమయ్యాయి. ఈదురు గాలులకు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. గూటాల, కొత్త పట్టిసీమ పట్టిసీమ పోలవరం గ్రామాలలో రోడ్లపై ఆరబెట్టిన వరి మొక్కజొన్న పంటలను రైతులు కాపాడుకోవడానికి రైతులు అవస్థలకు గురయ్యారు.

## అమరవీరుడు జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు సాకే శైలజనాథ్



**గార్లదిన్నె ప్రజా జ్యోతి న్యూస్ మే 12** లిదేశభద్రత కోసం, దేశ సమగ్రత కోసం పాకిస్తాన్ తో జరిగినటువంటి యుద్ధంలో, విరోచితంగా పోరాడి ప్రాణాలు వదిలినటువంటి అమరు జవాన్ మురళి నాయక్ మృతికి , ఆయన ఆత్మకు శాంతి కలగాలని సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లి తండాకు చెందినటువంటి మురళి నాయక్ దేశ సేవ కోసం ముందుకు వచ్చి, దేశానికి సేవ చేయటంలోని నిజమైనటువంటి ఆనందం ఉన్నదని గ్రహించి, ఈనెల 8వ తారీఖున పాకిస్తాన్ తో జరిగినటువంటి యుద్ధంలో శత్రు దేశ, ఉగ్రవాదులతో, తీవ్రవాదులతో విరోచితంగా పోరాడి వీరమరణం పొందడం జరిగినది.. మురళి నాయక్ యావత్తు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి యువతకు కూడా ఆదర్శంగా నిలవడం జరిగింది. ఎక్కడో సరిహద్దుల్లో జవాన్లు తమ విధులు సక్రమంగా నిర్వహించడం వలన, జమ్మూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ పౌరులు ప్రతి ఒక్కరు కూడా తమ తమ కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో ప్రతి ఒక్క యువత దేశ రక్షణ వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# భూ గర్భ జలాల పెంపుతోనే భవిష్యత్తు

**చిత్తూరు పార్లమెంటులో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టండి...**

**దూర దృష్టితో పని చేయండి..**

**చిత్తూరు జిల్లా యంత్రాంగానికి సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు....**



**మే 12,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** భూ గర్భ జలాల పెంపుతోనే భవిష్యత్తు అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. వేసవి నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటులో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. దూర దృష్టితో పని చేసినప్పుడే సమస్య నుంచి బయటపడగలమన్నారాయన. అడుగంటిన భూ గర్భ జలాలు.., నీటి గ్రిడ్ పనులు ఇంకెప్పుడు అనే వార్తా కథనాల పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం ఢిల్లీ నుంచి స్పందించారు. మొన్న చిత్తూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన.., రాష్ట్ర మంత్రి పి.రాం ప్రసాద రెడ్డి నేతృత్వంలో జరిగిన జిల్లా సమిక్షా కమిటీ సమావేశంలో భూ గర్భ జలాల పెంపు.., నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై సుదీర్ఘంగా సమీక్షించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. . ఇదే అంశానికి సంబంధించి దిశానిర్దేశం చేసి.., అధికారులను అప్రమత్తం చేసామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడొద్దని జిల్లా యంత్రాంగానికి తెలియజేసినట్లు చెప్పారు. ముందు చూపుతో..చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చిత్తూరు పార్లమెంటులో నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలు అభినందనీయమన్నారు. భూ గర్భ జలాల పెంపు కోసం.., గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. ఇప్పుడు కూడా ఏపీ సీఎం చంద్రబాబు అదే పంథాలో కొనసాగుతున్నారని చెప్పారు. ఇకపోతే... వేసవి నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటులో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. మరీ ముఖ్యంగా చిత్తూరు పార్లమెంటు అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తాను.., నీటి ఎద్దడి నివారణకు కావలసిన సహాయ సహకారాలు అందించేందుకు వెనకాడబోనని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పష్టం చేశారు.


# కొవ్వూరు డివిజన్ పరిధిలో వర్షాకాలంలో నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా ఇసుక స్టాక్ యార్డులు

**ఆర్డీవో రాణి సుస్మిత**



**తాళ్లపూడి మండలం, మే12, ప్రజాజ్యోతి న్యూస్** రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఇసుక ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలియ చేశారు. సోమవారం కొవ్వూరు మండలం లోని చిడిపి , కుమార దేవం 1, 2, ఇసుక యార్డు లను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత వివరాలు తెలియ చేస్తూ, రానున్న వర్షాకాలం లో నిర్మాణ పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఇసుక అందుబాటులో ఉంచడం కోసం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఆయా స్టాక్ పాయింట్లు లో ఇసుక స్టాక్ యార్డులలో అందుబాటులో ఉన్న స్టాక్ ను పరిశీలన చేసినట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుశ్మిత తెలిపారు. స్టాక్ యార్డు పాయింట్లలో టార్గెట్ ఇవ్వడం జరిగిందని, ఆ టార్గెట్ ప్రకారం ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో తనిఖీలు సందర్భంగా త్వరలో వర్షాకాలం వస్తోందని, గోదావరి నదిలో ఇసుక ఎక్కువ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొవ్వూరు డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 77,196 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో తీసుకుని రావడం జరిగిందనీ పేర్కొన్నారు

# ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ నియామకం పట్ల హర్షం



**తాళ్లపూడి ,మే12, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కె. ఎస్. జవహర్ ను నియమించిన సందర్భంగా మండలంలోని గ్రామాలలో అభిమానులు సంబరాలు చేశారు బల్లిపాడు గ్రామంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఆత్కూరి రాంబాబు ఆధ్వర్యంలో అడ్వకేట్ కొప్పాక నరసయ్య సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొప్పాకనరసయ్య మాట్లాడుతూ జవహర్ కు ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లారని పార్టీ కి అంకిత భావంతో ఎన్నో సేవలందించిన ఆయనకు ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి రాష్ట్ర మరియు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జవహర్ కు క్యాబినెట్ హోదా ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అలాగే మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కి బల్లిపాడు గ్రామ ప్రజలు తరపు నుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నామనిఅన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ ప్రెసిడెంట్ ఆత్కూరిరాంబాబు, వల్లభనిసత్యనారాయణ, మద్దుకూరిపండు, మద్దుకూరి ప్రసాద్, కొప్పాకనరసయ్య, కొప్పాక రవి,ఖండవల్లి లాజరు,కొప్పాక శ్రీమ తదితరులు ఉన్నారు

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు



**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తాసిల్దార్ అరుణకుమారి తెలిపారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను ఆమె ప్రారంభించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్. కోటి బాబు, యూనిట్ ఇన్చార్జి కృష్ణ లు మాట్లాడుతూ.

మండల పరిధిలో ఉన్న సంత గౌరమ్మపేట, వినాయకుపల్లి గ్రామాలకు చెందిన రైతులు ప్రకృతి వ్యవసాయ నవధాన్యాలు సాగు,ద్రవ జీవామృతం, ఘనజీవామృతం, పంచ గవ్య, నీమాస్త్రం, అగ్ని అస్త్రం, కషాయాలు ద్రావణాలు ఉపయోగిస్తూ ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో రైతులు పండించిన ఉత్పత్తులు ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని.స్టాల్ వద్ద ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, చిరు ధాన్యాలు పౌడర్ తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చిన అధికారులకు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మటం జరుగుతుందని వారు తెలిపారు.

## నాంది ఫౌండేషన్ ఉద్యోగి మృతి



**మే 12 ప్రజా జ్యోతిన్యూస్:రిపోర్టర్ వి.శంకర్** మండలంలో టోకురూ పంచాయితీ, పెంపుడు వలస గ్రామానికి చెందిన పాంగి అప్పలరాజు అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్ తో కాళ్లు చేతులు పడిపోయి కేజీహెచ్ విశాఖపట్నం ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందడంతో తోటి సహాయ ఉద్యోగులు, కుటుంబీకులు తీవ్ర విషాదంతో కన్నీరు మున్నీరు అయ్యారు. అప్పలరాజు మృతితో పెంపుడువలస గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి నాంది ఫౌండేషన్ సంస్థ వారు మృతి చెందిన అప్పలరాజు కుటుంబానికి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక





**గార్లదిన్నె మే 12 ప్రజా జ్యోతి న్యూస్:** గార్లదిన్నె మండలం తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్నటువంటి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్రజా సమస్యల పరిష్కారక వేదికను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా విభాగం సంబంధించినటువంటి అన్ని శాఖల అధికారులు మరియు సింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పాల్గొని దాదాపుగా 360 అర్జీలను ఈ వేదిక నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం కేంద్రం నందు పలు సమస్యలపై ఎన్నో రకాల అర్జీలు ఎక్కువ మోతాదులో గార్లదిన్నె మండలం నుంచి నమోదు చేయడం వలన ప్రజా సమస్యల పరిష్కార వేదికను గార్లదిన్నె మండల కేంద్రం నందు నిర్వహించడం జరిగిందని రిపీటెడ్ గా నమోదైనటువంటి అర్జీల పట్ల కూడా తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మురళి నాయక్ ఘన నివాళులు




**గుంతకల్లు మే 12 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (అటానమస్) జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన సిపాయి మురళి నాయక్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య,అధ్యాపకులు, ఎన్సిసి విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా అశ్రు నివాళులు అర్పించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మురళి నాయక్ 6 ఆంధ్ర బెటాలియన్ అనంతపూర్ ఎన్సిసి విద్యార్థి గా ఉంటూ బి సర్టిఫికెట్ సాధించాడు.ఇండియన్ ఆర్మీ లో భాగమైన అగ్ని వీర్ అర్హత పొంది దేశ సేవలు చేస్తుండగా భారత్,పాకిస్తాన్ మధ్య జరిగినటు వంటి యుద్ధంలో వీరమరణం పొందాడని, సిపాయి మురళి నాయక్ భారతీయుల హృదయాలలో స్థిర స్థాయిగా నిలిచారని అన్నారు.ఎస్కేపి ప్రభుత్వడిగ్రీ కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ బాలకృష్ణ, అధ్యాపకులు ఆర్.నాగరాజు, యు.రాఘవేంద్ర ప్రసాద్,ఎన్ ఏ.అల్తాఫ్,బసవరాజు, మల్లేష్,వై.వనజమ్మ,అశోక్, జాకీర్,మరియు ఎన్సిసి విద్యార్థులు అశ్రునివాళులు అర్పించారు.

## పగిలిన పైప్ లైన్ కు తక్షణమే మరమ్మతులు చేపట్టండి - మున్సిపల్ కమిషనర్



**బద్వేల్ మే 12 (ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారిపల్లి దగ్గర నేషనల్ హైవే వారు రోడ్డుపనులు చేస్తూ మెయిన్ పైప్ లైన్ డ్యామేజ్ చేశారు. విషయం తెలుసుకున్న కమిషనర్ అసిస్టెంట్ ఇంజనీర్ ఇరువురు కలిసి డ్యామేజ్ పరిశీలించి కంపెనీ ఇంజినీర్ లను మందలించి తక్షణమే మరమ్మత్తులు చేయాలని సూచించారు. డ్యామేజ్ అయిన పైప్ లైన్ మరమ్మత్తులు చేయుట కొరకు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నందు మోటార్ లు ఆఫ్ చేయడం జరిగిందన్నారు. వీలైనంత తొందరగా మరమ్మత్తులు పూర్తి చేయించి నీటిసరఫరాపునరుద్ధరిస్తామని కమిషనర్ తెలిపారు.


## ఎస్ కోటలో ఈదురు గాలులతో కూడిన వర్షం.






**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట. మండలంలోని సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. మురుగు కాలువలు చెత్తాచెదారాలతో పూడుకు పోవటం వలన మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. విశాఖ అరకు రహదారిలో రోడ్డు మార్జిన్ ఆక్రమించి కాలువలపై వ్యాపారస్తులు నిర్మాణాలు చేపట్టడం వల్ల వరుసపు నీరు నిల్వ ఉండే విశాఖ అరకు రహదారిలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం కురిసిన ప్రతిసారి ఇదే తంతు అలవాటుగా మారుతున్నప్పటికీ పంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో రోడ్డు మార్గం ఆక్రమణలు తొలగించి కాలువ పూడికలు చేయాలని స్పెషల్ డ్రైవ్ నడుస్తున్నప్పటికీ పట్టణంలో పంచాయతీ అధికారులు ఆ ఊసే ఎత్తడం లేదు. ఇకనైనా కాలువలో ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించి మురుగునీరు పోయేందుకు కాలువలు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రోడ్లపై నీరు నిలవ లేకుండా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గంట్యాడ మండలంలో ఈదురుగాలుల బీభత్సం..





గంట్యాడ, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము : గంట్యాడ మండలంలో సోమవారం సాయంత్రం వర్షంతో పాటు బలమైన ఈదురు గాలులు వీచాయి. గాలుల తీవ్రత కారణంగా మదనాపురంతో పాటు పరిసర గ్రామాలలోని అరటి మొక్కలు పెద్ద సంఖ్యలో నేలకొరిగాయి. వసాది గ్రామంలో రోడ్డుకు అడ్డంగా చెట్టు కూలడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొత్తవెలగాడలో విద్యుత్ ట్రాన్స్ ఫారంపై తాటిచెట్టు పడడంతో అది ధ్వంసం అయింది.

## ప్రకృతి వ్యవసాయం తో అధిక దిగుబడులు


**– యూనిట్ ఇంచార్జి సంతోషి కుమారి**




**జి.సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్:** ప్రకృతి వ్యవసాయం తో అధిక దిగుబడులు సాధించవచ్చునని యూనిట్ ఇంచార్జి సంతోషి కుమారి తెలిపారు. జి. సిగడం మండలం దేవరవలస గ్రామంలో గ్రామసభ ర్యాలీ ఎరియాటు చేసి ప్రకృతి వ్యవసాయం నవధాన్యాలు విస్తరణపై అవగాహన కలించారు. . ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ గురించి యూనిట్ ఇంచార్జ్ సంతోషి కుమారి మాట్లాడారు.గ్రామంలో ఎక్కువగా వరి, మొక్కజొన్న ప్రధాన పంట కాబట్టి వరి పంటలో ఉడుపు లో నవధాన్యాలు కిట్టు 700 రూపాయలు, మొక్కజొన్నలో కిట్టు 500 రూపాయలు కిట్టు గా రైతులు సమక్షంలో తయారుచేసి రైతులకు వాటి ఉపయోగాలు లాభాలు గురించి వివరించారు. రసాయనిక ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గిపోతుందని ,సేంద్రీయ సాగు తో భూసారం పెరిగి పంటలు సమృద్ధిగా పండుతాయని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం లో నిపుణులైన రైతులు టి శ్రీనివాసరావు , జె రమణమూర్తి లను రైతులు సమక్షంలో సర్పంచ్ వెంకట్ రాజు సన్మానించారు.. ఈ కార్యక్రమానికి రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వి. ఓ . ఏ లు ,వి. ఏ . ఏ లు , రైతులు పాల్గొన్నారు.

## పీ.ఎం. జన్. మన్ పథకంకింద 9 0 8. పక్కా గృహాలు మంజూరు.

(ఏ.ఈ నాగేశ్వరరావు వెల్లడి.)



అల్లూరి సీతారామరాజు జిల్లా అంతగిరి మండలం మారుమూల గిరిజన గ్రామాలలో నివసిస్తున్న పి. వి. టి. జి. తెగ కులాలకు ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద మండలానికి 9 %శీ% 8 పక్కా గృహాలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని అనంతగిరి మండలం ఏ.ఈ వెనుగొండ నాగేశ్వరరావు సోమవారం నాడు ప్రజా జ్యోతిని కలిసి వివరాలు వెల్లడించారు. మంజూరైన ఇల్లు నిర్మాణాలకు గాను ప్రస్తుతం 28.గృహాలు పూర్తి చేయడం జరిగిందని. అధికారి వెల్లడించారు మిగతా నిర్మాణాలు మార్చి నెల నాటికి పూర్తి చేయడం జరుగుతుందని అధికారి వెల్లడించారు. ప్రస్తుతం 2 78 గృహాలు పునాది లెవుల్లో ఉన్నాయని 268. గేబుల్ లెవెల్ 89. స్లాబ్ లెబుల్లో ఉన్నాయని వివరించారు. ఒక్కొక్క గృహ నిర్మాణానికి మూడు లక్షల 39.వేల రూపాయలు నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. అదేవిధంగా 2021.22 సంవత్సరంలో ప్రధానమంత్రి ఆయాస్ యోజన గ్రామీణ్ పథకం కింద 11.వేల 14. పక్కా గృహాలు మంజూరు కాగా 254. గృహాలుపూర్తయ్యాయని 335. గృహాలు పునాదులు తో ఉన్నాయని 232. గృహాలు పునాది లెవెల్ . 25 8. గేబుల్ లెవెల్. 11. స్లాబులు వేసినవి ఉన్నాయని తెలిపారు ఇవి ఒక్కొక్కఇంటి నిర్మాణం విలువ ఒక లక్ష 89 వేల రూపాయలు విలువగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఏ.ఈ అన్నారు. గృహ మంజూరు లబ్ధిదారులు దృష్టి పెట్టి పూర్తి చేస్తే బిల్లులు చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## మే 13, 14వ తేదీన జరగనున్న చిత్తూరు నడి వీధి గంగమ్మ జాతర ఏర్పాట్లను





**మే 12,(ప్రజా జ్యోతి)చిత్తూరు జిల్లా ప్రతినిధి** ప్రతి సంవత్సరం చిత్తూరు పట్టణంలోని బజార్ వీధిలో జరుగుతున్న నడివీధి గంగమ్మ జాతరకు సంబంధించిన ప్రాంతాలను జిల్లా ఎస్పీ ఆలయ ధర్మకర్త సతీమ? ణి సి.కె.లావణ్య, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు తో కలిసి చర్చి వీధి, బజార్ వీధి, శివాలయం వీధి, డీజే నిర్వహిస్తున్న మ్యాక్స్ షోరూం అమ్మవారిని నిమజ్జనం చేస్తున్న ప్రాంతాలన్నీ పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఏటా చిత్తూరు పట్టణములో గంగమ్మ జాతర ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఈ సంవత్సరం కూడా జాతరకు తగిన పోలీస్ సిబ్బంది తో పాటు, అదనపు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ లో బాగంగా జాతర నిర్వహించే ప్రదేశాలలో ట్రాఫిక్ మళ్లింపు చేసామని తెలిపారు. పిక్ పాకెటింగ్, ఆకతాయిల వెకిలి చేష్టల నివారణకు నిష్ణాతులైన క్రైమ్ సిబ్బందితో ప్రత్యేక క్రైమ్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతాము అని అన్నారు. జాతర సమయంలో ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా జాతర సజావుగా జరిగేల సహకరించాలని పట్టణ ప్రజలను కోరారు. అనంతరం చిత్తూరు సాయుధ దళ పెరేడ్ గ్రౌండ్ నందు బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేసారు. గంగమ్మ జాతర ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ జాతరకు జనసందోహం ఎక్కువగా ఉంటుందని కావున విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు శ్రద్ధగా తమకు కేటాయించిన డ్యూటీ ని చెయ్యాలని ఎక్కడ అలసత్వం వహించాకుడదు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ లో బాగంగా ప్రజలకు సహాయపడాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ముగిసి కౌంటింగ్ కు దగ్గర పడుతున్న తరుణంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఏదైనా గొడవ లేదా శాంతి భద్రతలకు బంగం వస్తుందేమో అని అనుమానం ఉంటే వెంటనే పై అధికారులకు తెలియజేస్తూ అదనపు సిబ్బంది వచ్చే వరకు అక్కడి పరిస్థితిని అదుపులో ఉంచాలి. జాతర సమయం కనుక రద్దీ ఎక్కువ ఉంటుంది కాబట్టి పిక్ పాకెటింగ్ కు అవకాశం ఉండొచ్చు కాబట్టి తమ విధి నిర్వహిస్తూనే అలాంటి వారిని గమనిస్తూ ఉండాలి. ఎవరికైన ఏదైనా సమస్య ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలి. అందరు తమకి కేటాయించిన డ్యూటీ ని చక్కగా నిర్వహించి జాతరను ప్రశాంత వాతావరణంలో ముగిసేల చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు, ఏ.ఆర్.అడిషనల్ ఎస్పీ శివానంద కిషోర్, చిత్తూరు సబ్-డివిజన్ డిఎస్పీ టి.సాయినాథ్, నగరి డి.ఎస్పీ సయ్యద్ మొహమ్మద్ అజీజ్, ఏ.ఆర్. డి.ఎస్పీ లు చిన్ని కృష్ణ, మహబూబ్ బాష, పట్టణ ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ. లు, బందోబస్త్ సిబ్బంది, జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించాలి

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.







**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, సమస్యలను వివరించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మే 12, సోమవారం నాడు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 46 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 19, కుటుంబ కలహాలకు సంబంధించినవి 3, మోసాలకు పాల్పడినట్లు 8, ఇతర సంబంధించినవి 16 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లాపోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దోమల రాకుండా మందు పిచకారి...

మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు.



**ప్రజాజ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి కేజీబీవీ, రాతన ఆశ్రమ పాఠశాలల్లో సోమవారము మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్న రూములన్నిటికీ సొల్యూషన్ పిచికారి చేసినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలకోట నుండి తప్పించుకోవడానికి ఈ సొల్యూషన్ పిచికారి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మలేరియా ఇతర అంత వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్య పాఠశాలల్లో పిచాకారి చేయడం జరిగిందన్నారు. పిచకారి వల్ల దోమలు నుండి తప్పించుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో సుపర్వేజర్ నాగమ్మ, ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## 14 నుండి పెండేకల్లు ఆర్ఎస్ లో దస్తగిరి స్వామి ఉరుసు..



**ప్రజా జ్యోతి తుగ్గలి :** తుగ్గలి మండలం పెండేకల్ ఆర్ఎస్ గ్రామం వెలసిన శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ మహబూబ్ సుభాహాని దస్తగిరి స్వామి ఉరుసు ఈనెల 14 నుండి 16 వరకు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు సోమవారము తెలిపారు. 14 గంధం, 15 ఊరుసు, 16 న జియారత్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదము పొందాలని పెద్దలు తెలిపారు.

## మే 20వ తేదీ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.




**పోడూరు /పెనుగొండ, మే 12,ప్రజాజ్యోతి న్యూస్.** లేబర్ కోడ్స్ రద్దు కోసం ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఉమ్మడిగా 11 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఎస్కే పాదుషా ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులందరికి కనీసం 26,000 ఇవ్వాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అధిక ధరల అరికట్టాలని, బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 20వ తేదీన జరిగే సమ్మెలో వ్యవసాయ కార్మికులు తమ పనులు నిలుపుదల చేసి పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం విద్యుత్తు, రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్, విశాఖ స్టీల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తుందని అన్నారు. దేశం ప్రభుత్వ రంగ వలనే అభివృద్ధి అవుతుందని అన్నారు. హామీ ఉపాధి పని చేసే వారిని వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం, సామాజిక భద్రత అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఉద్యోగులు అంతా మే 20 సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు పి వెంకట్రావు, సత్యవతి, ఎస్ మంగ, చలుమూరి సత్యవతి, మరడాని నాగలక్ష్మి, కర్రీ అరుణ, పూలపల్లి మంగ, మల్లుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి మాదిగలకు ఇచ్చినందుకు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు

ఏపి ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దబ్బలకృష్ణ



**ప్రజా జ్యోతి పత్తికొండ** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాదిగలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సామాజిక న్యాయ సూత్రాన్ని పాటిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దబ్బలకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి ఏ ప్రభుత్వము మాదిగలకు ఇవ్వలేదని అయితే నేటి కూటమి ప్రభుత్వము మాదిగలకు కేటాయిస్తూ మాజీ మంత్రి విద్యావంతులు అయిన జవహర్ గారికి ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవిని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మరిన్ని ఇలాంటి పదవులు పార్టీ కోసం పనిచేసిన పార్టీ నే నమ్ముకున్న మాదిగలను గుర్తిస్తూ మరిన్ని పదవులు ఇస్తారని ఆశిస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టానికి మండల అధికార యంత్రంగా తూట్లు

అధికారులు మారిన -బోర్డులో మారని పేర్లు....

నిర్లక్ష్యం... వహిస్తున్న సిబ్బంది

**ప్రజా జ్యోతి తుగ్గలి** సామాన్యునికి వజ్రాయుధలాంటి చట్టమైన సమాచార హక్కు చట్టానికి మండల అధికార యంత్రంగా తూట్లు పొడుస్తుంది.ప్రజల్లోప్రశ్నించే తత్వాన్ని పెంచడమే ఉద్దేశంగా సమాచార హక్కు చట్టం-2005 నిర్లక్ష్యంతో నీరుగారిపోతుంది.సమాచారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే ఎవరికి దరఖాస్తు అందజేయాల్లో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేసి దానిపై సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు, ఫోన్ నెంబర్లు రాయించి ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలి. కానీ కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల తుగ్గలి మండలంలో పలు సచివాలయ కార్యాలయంలోస.హ చట్టం బోర్డులేవి ఏర్పాటు చేయలేదు. కార్యాలయాల్లో బదిలీ అయిన అధికారుల పేర్లు, మరికొన్ని కార్యాలయాల్లో అధికార పేర్లు లేకుండానే బోర్డులు దర్శనమిస్తున్నాయి. స.హ చట్టం బోర్డు లేకపోవడంతో ఎవరికి దరఖాస్తు చేయాలో తెలియక దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స.హ.చట్టం బోర్డులు ఏర్పాటు చేసి సామాన్యులను చైతన్యవంతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దివ్యాంగురాలు వద్దకు స్వయంగా వెళ్లి అర్జీ తీసుకున్న ఎస్పీ



**బాపట్ల మే 12 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ నిర్వహించారు అర్జీదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించారు.అర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు ఇతర సమస్యలపై 63 మంది అర్జీదారులు వారి సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన 38 సంవత్సరాలు దివ్యాంగురాలైన పోతుపాలేపు నాగరాజ తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చింది అధికారుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా ఆమె వద్దకే వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరిత గతిన సమస్యను పరిష్కరించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించారా ?

సమావేశానికి సమయానికి హాజరు కాని అధికారులు.. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

మండల అధికారులపై ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం.. పలు రెవెన్యూ సమస్యలపై సుదీర్ఘ చర్చ

ప్రభుత్వ , దేవాదాయ భూములను పరిరక్షించే భాధ్యత అధికారులదే.. నిర్లక్ష్యంగా ఉన్న ఎం.డి.ఎల్ వాహనాల సిబ్బందిని తొలగించాలి

ఎసైన్ మెంట్ కమిటీ ఆమోదం లేకుండా షేక్ పట్టా భూము లపై నివేదిక ఇవ్వాలి.. పలు సమస్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :**
సమావేశాలకు , ప్రజా ప్రతినిధుల సమీక్షలకు సమయానికి రావడం అలవాటు లేదా అంటూ మండల అధికారులపై రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. రవికుమార్ 11 గంటలకు సమావేశానికి చేరుకునే సమయానికి కేవలం నలుగురు మాత్రమే హాజరు కావడం పై ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పైనే చర్చించారు. రేషన్ పంపిణీ లో ఎం.డి.ఎల్ వాహనాల సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారని , 15 దాటినా పొందూరు పట్టణంలో కార్డుదారులకు రేషన్ అందడం లేదని ఎంపీటీసీ 4 బాడాన హారిక రవికుమార్ దృష్టికి తీసుకువెళ్ళారు. పొందూరు పట్టణంలో ఎం.డి.ఎల్ సిబ్బంది రేషన్ సరఫరా భాద్యతలను తప్పించి రేషన్ డీలర్లకు అప్పగించాలని ఆదేశించారు. భూరికార్డుల సవరణకు ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు స్పష్టమైన అదేశాలిచ్చిందని పొరపాటున 22 ఏ రికార్డులలో నమోదు అయిన ప్రవేట్ భూముల నమోదును సవరించాలని ,ప్రభుత్వ దేవాదాయ భూములు ప్రవేట్ భూములుగా నమోదైన వాటిని 22 ఏ రిజిస్టర్ లో చేర్చాలని తహసీల్దార్ ను ఆదేశించారు. పొందూరు పైడికొండ 42, 39 సర్వే నెంబర్ల లో ఎసైన్ మెంట్ కమిటీ ఆమోదం లేకుండా పొందిన షేక్ పట్టా భూములపై నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ ఆర్ వెంకటేష్ ను ఆదేశించారు. సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ,సమయానికి ఎవరూ హాజరు కావడం లేదని పలువురు ఎంపీటీసీ ల పిర్యాదు పై సచివాలయాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఎంపిడిఓ మన్మథ రావు ను , తహసీల్దార్ వెంకటేష్ ను సూచించారు. జోగన్న పేట పరిధిలో పి. ఏ.సి.ఎస్ కు సంబంధించిన విలువైన భూమిని కబ్జాకు గురైందని , దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ రే గిడి లక్ష్మీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ విషయం పై ఎమ్మెల్యే స్పందించి తక్షణమే అధికారులు కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని పి. ఎ.సి.ఎస్ కు అప్పగించాలని తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు.. ఎటువంటి అవగాహన లేకుండా తప్పుడు ఫిర్యాదులతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ కు పిర్యాదు పై తీర్మాణం చేయాలని రవికుమార్ తెలిపారు.ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ నిధులతో చేసిన పనులను తక్షణమే అప్ లోడ్ చేసి బిల్లులు మంజూరయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం మన్మధ రావు ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల,ఈ.ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , ఏ.పి.ఎం గురుగు బెల్లి శ్యామల రావు , ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మెట్ట సుజాత ,హౌసింగ్ ఏ.ఈ దున్న బాబూ రావు , ఆర్.ఎం.బి జె.ఈ ,తాడి వలస పి.హెచ్.సి డాక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ ,స్థానిక సర్పంచ్ రే గి డి లక్ష్మీ , కింతలి సర్పంచ్ పైడి రాం ప్రసాద్ , నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక , దళ్ల వలస సర్పంచ్ కిలాన జ్యోతి , పిల్లల వలస సర్పంచ్ బూడుమూరు పోలి నాయుడు , తుంగపేట సర్పంచ్ పప్పల వేణు గోపాల రావు , మల్కాం సర్పంచ్ జాడ శ్రీనివాస రావు , ఎంపిటిసిలు సీతారామ రాజు , హనుమంతు రావు , అన్నెపు కుమారి ,, కె చెల్లామాంబ , వడగా పార్వతి ,లో లు గు లక్షుమ్ నాయుడు , రాజప్పుడు అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బాపట్ల భావనారాయణ స్వామి రథోత్సవం...

కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన దేవాదాయ శాఖ మంత్రి...



**బాపట్ల మే 12 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల బావున్నారాయన స్వామి 1432వ బ్రహ్మోత్సవాలలో పాల్గొనటం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు అనంతరం సోమవారం స్వామివారి రథోత్సవాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భావనారాయణ స్వామి ఆశీస్సులతో దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ మరియు ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు బాపట్లలోని, భావపురి కాలనీలో కొలువైన శ్రీ మత్యుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా స్వామి వారికి మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించారు. భావనారాయణ స్వామి నవాహనిక వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగునున్నాయని ఆయన తెలిపారు. భావనారాయన స్వామి వారి కొరకు 1.కోటి 50 లక్షల రూపాయల ఖర్చుతో నూతన రధాన్ని తయారు చేయడం జరిగిందని చెప్పారు వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 9వ రోజు సోమవారం శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం నూతనంగా నిర్మించబడిన దివ్యరథంలో నగరోత్సవం నిర్వహించడం చాలా శుభపరిణామమని పేర్కొన్నారు భావనారాయణ స్వామి కొలువైన బాపట్లలో నివసించే ప్రజలందరూ ఎంతో ధన్యులన్నారు స్వామి వారి ఆశీస్సులతో దేశ,రాష్ట్ర ప్రభుత్వాలు సుభిక్షంగా ఉండాలని మంత్రి కోరారు. స్వామివారి దివ్య రథ నగర ఉత్సవంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య, గుడి వంశపార పర్య ధర్మకర్త రమణబాబు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజ్యలక్ష్మి సమేత వీరభవనారాయణ స్వామి రథోత్సవం...

**పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి...**



**బాపట్ల మే 12 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామివారి 1432వ రథోత్సవం సందర్భంగా విచ్చేసిన మాజీ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు అనంతరం స్వామివారి దివ్య రథోత్సవా ప్రారంభానికి కొబ్బరికాయ కొట్టి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు కోన రఘుపతి మాట్లాడుతూ శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర బావున్నారాయన స్వామి నూతన రథం మీద ఆసీనులై దర్శనమివ్వటం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు రథోత్సవానికి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని కోన రఘుపతి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు కోకి రాఘవరెడ్డి కుక్కల గడ్డ చెంచయ్య సముద్రాల గౌడ్ జోగి రాజా తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రాజ్యలక్ష్మి సమేత వీరభవనారాయణ స్వామి రథోత్సవం...

పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు...



**బాపట్ల మే 12 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామివారి 1432వ రథోత్సవం సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి దివ్య రథోత్సవానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర బావున్నారాయన స్వామి తిరునాళ్ల జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నందున ఈ సంవత్సరం మాత్రం స్వామి వారు నూతన రథం మీద ఆసీనులై దర్శనమివ్వటం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు ఈ సంవత్సరం నూతన రథంపై ఆశీనులై బాపట్ల పురవీధుల్లో ఆ బావున్నారాయన స్వామి దర్శన భాగ్యం కనులారా చూసి తరించాలని ప్రతి సంవత్సరం వచ్చే దానికంటే ఎక్కువమంది వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని ఎమ్మెల్యే నరేంద్ర వరమరాజు ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం వేలాదిగా పాల్గొన్న భక్తులకు శ్రీ రాజ్యలక్ష్మి సమేత వీరభవనారాయణ స్వామి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో దీవించాలని కోరారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రథోత్సవం జరిగేలా జాగ్రత్తలు తీసుకున్న పోలీసువారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ ఎమ్మెస్ శేషు, శ్రీనివాసరావు కోటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పుష్కరాల్లో సామాన్యులకు సౌకర్యాలు అక్కర్లేదా....

**సరస్వతీ పుష్కరాలను నీర్వీర్యం చేస్తున్న మంథని ఎమ్మెల్యే**
**ఉద్యమం సమయంలో పుష్కరాలను ఘనంగా జరుపుకున్నం**
**ఒక్క విఐపీలకు మాత్రమే సకల సౌకర్యాలు కల్పిస్తే ఎట్లా**
**పుష్కరాల పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**జయశంకర్ భూపాలపల్లి :** పన్నెండ్లకోసారి వచ్చే సరస్వతీ పుష్కరాల్లో పుణ్యస్నానాలకు వచ్చే సామాన్యులకు కనీసం సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గు చేటు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆసహనం వ్యక్తం చేశారు. ఈ నెల 15 నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని గోదావరినదిలో ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన పుష్కర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానుండగా ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇద్దరూ కలిసి సరస్వతీ పుష్కరాలను నిర్వీర్యం చేసిండ్లని ఆయన ఆరోపించారు. గోదావరినది ఒడ్డున సరస్వతీ అమ్మవారి మండపాన్ని చూస్తే పుష్కర పనులు ఎలా చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండగా ఆయన సతీమణి ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గా ఉందని, వీరిద్దరు సరస్వతీ పుష్కరాలను ఘనంగా నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ఉన్నా ఆ విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సరస్వతీ పుష్కరాలు గతంలో రాజమండ్రిలోమాత్రమే జరిగేవని, తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ డిమాండ్ మేరకు గోదావరినదిలో పుష్కరాలు జరుపుకునే అవకావం వచ్చిందని, 2013లో సరస్వతీ పుష్కరాలను ఘనంగా జరుపుకున్నామని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుపుకునే సరస్వతీ పుష్కరాలపై మంథని ఎమ్మెల్యే పట్టింపులేమి దోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. పుష్కరాల నిర్వహణపై ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గత ఏడాది సెప్టెంబర్‌లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించగా మంథని ఎమ్మెల్యే ఈ ఏడాది జనవరిలో రివ్యూ మీటింగ్ నిర్వహించారని, పలుమార్లు రివ్యూ మీటింగ్‌లు నిర్వహించినా పనులు పూర్తికాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పుష్కరాలకు లక్షలాది మంది తరలివచ్చే సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. స్నానాలు చేసేందుకు వసతులు లేవని, టాయిలెట్లు, అపరకర్మ మండపం పూర్తి చేయలేదన్నారు. కేవలం వీఐపీలకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేశారని, ఈ పుష్కరాలకు సామాన్యులకు అనుమతిస్తరా లేదా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. సాక్ష్యాత్తు సరస్వతీ అమ్మవారు ఆవిర్భవించిన చోటునే పుష్కరాలు ప్రారంభం అవుతాయని చెప్తున్నారని, అక్కడ మాత్రం వీఐపీలకు సకల సౌకర్యాలు కల్పించారని ఆయన ఎద్దేవా చేశారు. వీఐపీలకు అంగరంగ వైభవంగా గుడారాలు ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి వస్తుండ్లని హెలీప్యాడ్‌ను పూర్తి చేశారని, వసతులు కల్పించారని ఆయన వివరించారు. పుష్కర పనులను ఎలాంటి నైపుణ్యం లేనివాళ్లకు అప్పగించారని, అధికారులు క్వాలిటీ చేయడానికి భయపడుతున్నారని ఆయన అన్నారు. బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మంథని ఎమ్మెల్యే ఆయన సతీమణి పుష్కరాలను పవిత్రంగా నిర్వహించాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ప్రస్తుతం ఇక్కడ పనులు, ఏర్పాట్లను చూస్తే ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే ఉన్నాడని, ప్రజల ఆకాంక్ష, మనోభావాలను గౌరవించడం లేదన్నారు. పలుమార్లు రివ్యూ మీటింగ్‌లు కమీషన్‌ల కోసమే పెట్టారని, ఈ క్రమంలోనే నాణ్యత లేని పనులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. సరస్వతీ పుష్కరాల్లో జరుగిన పనులపై క్వాలిటీ పరీక్షలు నిర్వహించాలని, సమగ్ర విచారణ జరిపించడంతో పాటు పనులకు సంబంధించిన నిధులు, పనులు, టెండర్ల జారీ ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పుష్కరాల్లో సామాన్యులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో తాము బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఈ సందర్బంగా ఆయన స్పష్టం చేశారు.

# 15న కాళేశ్వరంకు ముఖ్యమంత్రి
# పుష్కరాల్లో సామాన్యులకు సౌకర్యాలు అక్కర్లేదా



**జయశంకర్ భూపాలపల్లి :** దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం, దేశంలో రెండో ప్రాంతం అయిన కాళేశ్వర క్షేత్రం అద్భుతమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతిరోజు కాశీ పీఠాధిపతిపతులచే నది హారతి కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రతి రోజు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ 15వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హారతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రపంచంలో యముడు, శివుడు లింగాకరంలో వెలిసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండడం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకతని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని తెలిపారు. కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కర వేడుకులు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు. పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజుల పాటు భక్తులకు సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది



**జయశంకర్ భూపాలపల్లి :** పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి కి సంబంధించిన మొత్తం 35 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.14,78,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

**యువతకు ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాల ను కల్పించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఇటీవల పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు పొందిన మొత్తం 146 మందికి ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా రాష్ట్రంలో 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. సమీప భవిష్యత్‌లోనే అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**అదిలాబాద్ :** ప్రజల రక్షణ, భద్రతకై 24 గంటలు బాధ్యతాయుతంగా పని చేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ.సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు బాధితులకు లబ్ధి చేకూరుతుంది. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.దాదాపు 30 సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియజేసిన ఫిర్యాదు దారులు. సమస్యలను విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు. సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య అధికారిని జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు కలిసి సమస్యలను తెలియజేశారు. దాదాపు 30 మంది ఫిర్యాదు దారులు ఫిర్యాదులను సమర్పించగా అందులో కుటుంబ కలహాలు, కుటుంబ సమస్యలు, భార్యా భర్తల సమస్యలు, పలు కేసుల సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇచ్చి ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమాజంలో 24 గంటలు ప్రజల రక్షణ భద్రతకై పనిచేసే ఏకైక వ్యవస్థ జిల్లా పోలీసు వ్యవస్థ అని తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. జిల్లా ప్రజలు అసాంఘిక కార్యకలాపాలను జరుగుతున్న సమాచారం ఏదైనా మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా 8712659973 అనే నెంబర్ కి సమాచారాన్ని అందించవచ్చని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదు దారులలో పోలీసు వ్యవస్థ పరిధి దాటి ఉన్న ఆస్తి తగాదాలు, భూమి తగాదాలు పంచాయితీలు ఉన్నవాటికి చట్ట ప్రకారం ఉన్న నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో పరిష్కరించబడే ఏ ఫిర్యాదు నైనా వెంటనే స్వీకరించి పరిష్కరించి ప్రజలకు సరైన సమయంలో న్యాయాన్ని అందించి లబ్ధి చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం పెంచేలా పనిచేయాలి

**సిద్దిపేట :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం పెంచేలా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు:సోమవారం సమీకృత కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపల్స్, ఆయా శాఖల వెల్ఫేర్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఆయా కళాశాలల వారిగా సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గూర్చి ప్రిన్సిపల్ లతో ఆరా తీశారు. ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టీ చదివించాలని తెలిపారు. చేర్యాల, దుబ్బాక, మిర్దొడ్డి, కోహెడ మండలాల్లో గవర్నమెంట్ కాలేజ్ లో విద్యార్థులు ఎక్కువ జాయిన్ అవుతారనీ ఎక్కువ అడ్మిషన్ వచ్చే గ్రామాలను గుర్తించి బస్సు సౌకర్యం కోసం ఆర్టిసి రీజనల్ మేనేజర్లు మెదక్, కరీంనగర్, జనగాం లకు లెటర్ పెట్టీ బస్సు సౌకర్యం అందిస్తే ఎక్కువ విద్యార్థులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టీచర్స్, స్టూడెంట్స్ రెగ్యులర్ గా హాజరు, ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రులతో మీటింగ్ పెట్టాలి. అధ్యాపకులకు ఒక టార్గెట్ ఫిక్స్ చెయ్యాలని 10 రోజుల్లో సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నందున ఎక్స్ట్రా ఎఫెక్ట్ పెడితేనే రిజల్ట్ వస్తుంది. వచ్చే సంవత్సరం నుండి అన్ని కళాశాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ ఇంప్లిమెంట్ చేయబడుతుంది. గవర్నమెంట్ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాయి అన్ని హాస్టల్ లలో విద్యార్థులు ఎక్కువ శాతం చేరే విదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పనిసరి అద్దె భవనాలలో అగ్ని మాపక యంత్రాలు ఉండి ప్రతి సంవత్సరం చెక్ చెయ్యాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలిపారు. జగదేవ్ పూర్, మద్దూరు, దుల్మిట్ట మండలం లో ప్రీ మెట్రిక్ బాలుర వసతి గృహాలు నూతనంగా ఎస్సీ హాస్టల్ ప్రారంభించనున్నారని హాస్టల్ లో విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈవో కి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవీందర్ రెడ్డి, డిఇఓ శ్రీనివాసరెడ్డి, డిబిసీడీవో నాగరాజమ్మ, డిఎండబ్ల్యుఓ ఎస్ కే అహ్మద్, డిఎస్సిడిఓ కవిత, ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## తానాకాన్ 2025 - బ్రోచర్ ఆవిష్కరణ




**కరీంనగర్ :** తానా కాన్ – 2025 తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ 2025వ సంవత్సరానికి గాను కరీంనగర్ లోనీ స్థానిక ప్రతిమ హోటల్ నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి జరుగుతున్న సన్నాహకాలలో భాగంగా ఈరోజు తానాకాన్ 2025 బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్ మాట్లాడుతూ మే నెల 24 25 తేదీలలో టి హెచ్ ఎ ఎన్ ఎ జ 2 కు సంబంధించిన ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల తానా లీడర్స్ సంయుక్తంగా తానాకాన్ 2025 ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి స్థానిక ప్రతిమ హోటల్ నందు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు. ఇట్టి కాన్ఫరెన్స్ నందు మే 24వ తేదీ రోజున సి ఎం ఈ (కంటిన్యూవస్ మెడికల్ ఎడ్యుకేషన్) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే మే 25 వ తేదీ రోజున మధ్య చిన్న తరహా హాస్పిటల్ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని ఇందులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ( సి ఈ ఏ), హాస్పిటల్ పర్మిషన్స్ (న్యూ అండ్ రెన్యువల్) ., పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, ట్రేడ్ లైసెన్స్, ఎస్. టి. పి., తదితర హాస్పిటల్ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి నాలుగు సీఎం ఈ క్రెడిట్ పాయింట్స్ ప్రతి డాక్టర్ కి అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ చాట్ల శ్రీధర్ సివిఎం హాస్పిటల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రాజకుమార్ ఆర్ కే హాస్పిటల్ 25 26వ తేదీలకు కార్యక్రమ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కటారి సాగర హాస్పిటల్, వైస్ చైర్మన్ డాక్టర్ మహేందర్ బాబు, డాక్టర్ సునీల్ బాబు, డాక్టర్ మంజుల, డాక్టర్ శేషశైలజ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమము నందు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ చాట్ల శ్రీధర్, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ జగన్మోహన్రావు, డాక్టర్ నరేష్, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ రవికాంత్, డాక్టర్ మహేష్, డాక్టర్ నవీన్, డాక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలి:

**సిద్దిపేట :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

బిజినెస్

# ఎస్‌బీఐకి రిజర్వ్ బ్యాంక్ భారీ జరిమానా?

## బిల్స్‌గేట్స్ రూ.9 లక్షల కోట్లు దానం



మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్‌గేట్స్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తన సంపదలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్‌కు దానం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఆ సంపదతో గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టనున్నారు. 2045 నాటికి ఆ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి గేట్స్ ఫౌండేషన్‌ను పూర్తిగా మూసెయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం.. బిల్‌గేట్స్ సంపదలో 99 శాతం అంటే 107 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీ ప్రకారం రూ.9 లక్షల కోట్లు. అలాగే దాతల నుంచి విరాళాలు కూడా సేకరించి రాబోయే 20 ఏళ్లలో మరో 200 బిలియన్ డాలర్లు (రూ.16 లక్షల కోట్ల రూపాయలకు పైగా)ను కూడా ఖర్చుపెట్టబోతున్నారు. ఈ డబ్బును పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్‌కు ప్రపంచ కుభేరుడు అయిన వారెన్ బఫెట్ కూడా భారీగా విరాళాలు అందజేస్తుంటారు.

## వాట్సాప్‌లోనూ ఎల్ఐసి ప్రీమియం చెల్లింపులు




దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆన్‌లైన్ సేవలను మరింత విస్తరించింది. తాజాగా ప్రీమియం చెల్లింపులు మరింత సులభతరం చేయడానికి వీలుగా వాట్సాప్ బోట్ సేవలను ఆవిష్కరించింది. దీంతో పాలసీదారులు మరింత సౌకర్యంగా చెల్లింపులు జరిపేందుకు వీలుంటుందని ఎల్ఐసి పేర్కొంది. పోర్టల్‌లో రిజిస్టర్ కస్టమర్ నుంచి వాట్సప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ పాలసీదారుడికి సంబంధించి మొత్తం వివరాలు వెంటనే రానున్నాయని ఎల్ఐసి సిఇఒ, ఎండి సిద్దార్థ మోహంతి తెలిపారు. ఇలా వచ్చిన వివరాల ఆధారంగా యుపిఐ, నెట్ బ్యాంకింగ్, కార్డు ద్వారా ప్రీమియం చెల్లింపులు జరుపుకోవచ్చునన్నారు. దీంతో తమ బీమా ప్రీమియం చెల్లింపులు జరిపేందుకు మరో ప్రత్యామ్నాయం లభించినట్లయ్యిందని పేర్కొన్నారు.

రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. నిబంధనలను పాటించనందుకు బ్యాంకులు మరియు చీదీఖీజ లపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు జరిమానాలు విధిస్తూనే ఉంది. కొన్ని రోజుల క్రితం ఆర్‌బిఐ ఇండియన్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. ఈ విషయానికి సంబంధించిన వార్తలు ఏమిటంటే ఈసారి నిబంధనలను పాటించనందుకు రిజర్వ్ బ్యాంక్ దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. కొన్ని లోపాల కారణంగా బ్యాంకులపై ఈ చర్య తీసుకుంది. ఈసారి ూదీ× పై =దీ× రూ.1,72,80,000 జరిమానా విధించింది. దీనికి ముందే ూదీ× కి సెంట్రల్ బ్యాంక్ జరిమానా విధించింది. ఈసారి కూడా కొన్ని నియమాలను పాటించనందుకు ూదీ× కి ఈ జరిమానా విధించింది ఆర్బీఐ. వీటిలో 'రుణాలు, అడ్వాన్సులు–చట్టబద్ధమైన, ఇతర పరిమితులు', 'కస్టమర్ రక్షణ– అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయడం' 'బ్యాంకుల ద్వారా కరెంట్ ఖాతాలను తెరవడం వంటివి ఉన్నాయి. బ్యాంకు కస్టమర్లతో చేసుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రశ్నించనందుకు జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దీనితో పాటు జన



స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌పై ఆర్‌బిఐ రూ. 1 కోటి జరిమానా కూడా విధించింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 నిబంధనలను పాటించనందుకు ఈ జరిమానా విధించింది. నిబంధనలను పాటించనందున కూడా ఈ చర్య తీసుకున్నట్లు ఆర్‌బిఐ స్పష్టం చేసింది.రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ఇటువంటి జరిమానా చర్యలు తీసుకుంటుంది. ఈ రకమైన చర్య బ్యాంకు కస్టమర్లపై ఎటువంటి ప్రభావం చూపదు. బ్యాంకింగ్ కార్యకలాపాలు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు మునుపటిలాగానే కొనసాగుతాయి.

# సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా?

ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు. సెకండ్ హ్యాండ్ కారు కొనడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చాలా పొదుపుగా, సౌకర్యవంతంగా ఉంటుంది. అయితే, ఉపయోగించిన కారును కొనుగోలు చేసేటప్పుడు ప్రజల మనస్సులలో అనేక భయాలు ఉంటాయి. ఉదాహరణకు భారీ మొత్తాన్ని చెల్లించాల్సి రావడం లేదా చట్టపరమైన చర్యల భయం వంటివి. సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ఆ 5 విషయాల గురించి తెలుసుకుందాం. మీరు సెకండ్ హ్యాండ్ కారు కొన్నప్పుడల్లా తొందరపడి ఏ కాగితాన్ని విస్మరించకండి. కారు గుర్తించి అన్ని వివరాలు తెలుసుకోండి. కారు ఎప్పుడూ ఎటువంటి చట్టపరమైన సమస్యలలో చిక్కుకోలేదని నిర్ధారించుకోండి. బీమాను మీ పేరుకు బదిలీ చేయించుకోండి. కారుకు ఎటువంటి చెల్లింపులు లేవని నిర్ధారించుకోండి. చాలా సార్లు టెస్ట్ డ్రైవ్ సమయంలో కారు మంచి స్థితిలో ఉన్నప్పటికీ తరువాత సరిగ్గా నడపలేరు. అటువంటి పరిస్థితిలో కారు నిపుణుడిని సంప్రదించి ఇంజిన్, బ్రేక్‌లు, పెట్రోల్ ట్యాంక్, టైర్లను తనిఖీ చేయండి. ప్రజలు తమ కారును అమ్మడానికి తరచుగా ఓడోమీటర్‌ను ట్యాంపర్ చేస్తారు. కొంత సమయం



తర్వాత కారు మంచి మైలేజీని ఇవ్వడం లేదని మీరు గ్రహిస్తారు. విక్రేతలు తరచుగా ఇలాంఇవి దాచి పెడతారు. అందుకే సర్వీస్ సెంటర్‌లో మైలేజీని తనిఖీ చేసుకోండి. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఆన్‌లైన్ మార్కెట్‌లో కూడా మంచి డీల్స్ కోసం చూడండి. తరచుగా ఉత్సాహంలో ప్రజలు ఎక్కువ డబ్బు చెల్లించి తరువాత పశ్చాత్తాపపడతారు. అందుకే ఆన్‌లైన్ మార్కెట్‌ను కూడా తనిఖీ చేయాలి. ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు. నమ్మదగిన ప్రదేశం నుండి మాత్రమే కారు కొనండి.

# రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లి

స్పోర్ట్స్

అనుకున్నదే జరిగింది.. ఊహాగానాలే నిజమయ్యాయి!.. అవును.. టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించాడు. ఇంగ్లండ్‌తో కీలక సిరీస్‌కు ముందు తన నిర్ణయాన్ని ప్రకటించాడు. ఈ మేరకు.. "బ్యాగీ బ్లూ ధరించి టెస్టు క్రికెట్‌లో అడుగుపెట్టి ఇప్పటికి పద్నాలుగు ఏళ్లు గడిచాయి. ఈ ఫార్మాట్లో సుదీర్ఘకాలం కొనసాగుతానని నేను నిజంగా ఊహించనే లేదు. ఈ ఫార్మాట్ ఆటగాడిగా నన్ను ఎంతో పరీక్షించింది. నన్ను తీర్చిదిద్దింది. ఎన్నో పాఠాలు నేర్పించింది. వ్యక్తిగత జీవితంలోనూ నేను వాటిని అనుసరిస్తాను. వైట్ జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగానూ ఎంతో ప్రత్యేకమైనది. సుదీర్ఘంగా క్రీజులో ఉండటం.. అందులోనూ గుర్తుండిపోయే చిన్న చిన్న పెద్ద జ్ఞాపకాలు ఎల్లకాలం నాతో పాటే ఉంటాయి. ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం మనసుకు భారంగా ఉంది.. కానీ ఇందుకు ఇదే సరైన సమయమని అనిపించింది. ఆట కోసం నా సర్వస్వాన్ని ధారపోశాను. అందుకు ఆట కూడా నాకెంతో తిరిగి ఇచ్చింది. నిజానికి నేను చేసిన దాని కంటే.. ఆశించిన దానికంటే ఎక్కువగానే ఇచ్చింది. మనస్ఫూర్తిగా.. కృతజ్ఞతా భావంతో నేను ఈ ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నాను. క్రికెట్‌కు, నా సహచర ఆటగాళ్లకు, నా ప్రయాణాన్ని సుదీర్ఘకాలం కొనసాగించేలా చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.టెస్టు కెరీర్ సంతృప్తికరం. నేనెప్పుడు దీని గురించి తలచుకున్నా తప్పకుండా నా మోముపై చిరునవ్వు వెల్లివిరిస్తుంది. ౘ269.. ఇక సెలవు" అంటూ కోహ్లి ఉద్వేగపూరిత నోట్ షేర్ చేశాడు.



### 2011లో టెస్టుల్లో అరంగేట్రం

కాగా 2008లో వన్డేల ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన విరాట్ కోహ్లి.. ఆ తర్వాత మూడేళ్లకు అంటే 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. వెస్టిండీస్‌తో జమైకా వేదికగా టీమిండియా ఆడిన తొలి టెస్టులో క్యాప్ అందుకున్న ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. ఐదో స్థానంలో బ్యాటింగ్ చేశాడు.

### చేదు అనుభవం తర్వాత

తొలి ఇన్నింగ్స్‌లో పది బంతులు ఎదుర్కొని కేవలం నాలుగు పరుగులే చేసి నిష్క్రమించాడు. రెండో ఇన్నింగ్స్‌లో 54 బంతులు ఎదుర్కొని 15 రన్స్ మాత్రమే చేయగలిగాడు. అయితే, ఈ చేదు అనుభవం తర్వాత కోహ్లి తన ఆటను మెరుగుపరచుకున్నాడు.టీమిండియా మేటి టెస్టు బ్యాటర్లలో ఒకడిగా ఎదిగాడు. కెప్టెన్‌గానూ సంప్రదాయ క్రికెట్‌లో భారత్‌ను అగ్రస్థానంలో నిలిపాడు. ఆస్ట్రేలియా గడ్డపై చిరస్మరణీయ విజయం అందించాడు. తన కెరీర్‌లో మొత్తంగా 123 టెస్టులు ఆడిన కోహ్లి 9230 పరుగులు సాధించాడు. అతడి ఖాతాలో 31 అర్ధ శతకాలు, 30 సెంచరీలు, ఏడు డబుల్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 254.

### రోహిత్‌తో పాటే..

కాగా టీ20 ప్రపంచకప్–2024లో టీమిండియా చాంపియన్‌గా నిలిచిన తర్వాత.. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి కోహ్లి అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. తాజాగా రోహిత్ టెస్టులకు గుడ్ బై చెప్పిన ఆరు రోజులకే తానూ వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. కాగా గత కొంతకాలంగా రోహిత్, కోహ్లి టెస్టుల్లో విఫలమవుతున్న విషయం తెలిసిందే. ఇక కోహ్లి చివరగా పెర్త్‌లో ఆస్ట్రేలియా మీద తన టెస్టు సెంచరీ సాధించాడు. ఇక రోహిత్, కోహ్లి వన్డేలలో మాత్రం కొనసాగనున్నారు.

## కోహ్లి రిటైర్మెంట్..

## 12 ఏళ్ల నాటి సంఘటనను గుర్తు చేసుకున్న సచిన్



**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో సుదీర్ఘ ఫార్మాట్‌కు కోహ్లీ అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ క్రీడా ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ విరాట్ టెస్టులకు గుడ్ బై చెప్పడంపై స్పందించాడు. యువ క్రికెటర్లు తమ కలలను సాకారం చేసుకునేలా స్ఫూర్తినిచ్చే వారసత్వాన్ని కోహ్లీ నిర్మించాడని కొనియాడాడు. అంతేకాకుండా 12 ఏళ్ల క్రితం జరిగిన ఓ సంఘటను సచిన్ గుర్తు చేసుకున్నాడు. తన చివరి టెస్టు మ్యాచ్ రోజు కోహ్లీ చేసిన పనిని ఎప్పటికీ మర్చిపోలేనని సచిన్ పేర్కొన్నాడు. 'కోహ్లీ.. నువ్వు టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో నాకు అద్భుతమైన సంఘటన గుర్తుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం నా చివరి టెస్టు సందర్భంగా నువ్వు మీ దివంగత తండ్రి ఇచ్చిన ఓ దారాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించావు. అది నీకు వ్యక్తిగతమైనది కావడంతో స్వీకరించలేకపోయాను. అయితే, నువ్వు అలా చేయడం నా హృదయాన్ని హత్తుకుంది. నా మనసులో చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాంటి దారాన్ని నేను ఇవ్వలేను. దయచేసి నా అభిమానాన్ని, అభినందనలను స్వీకరించండి. ఎంతోమంది యువ క్రికెటర్లు తమ కలలను సాకారం చేసుకునేలా స్ఫూర్తినిచ్చే వారసత్వాన్ని నిర్మించావు. నీ కెరీర్ అద్భుతంగా సాగింది. భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశావు. నీ అద్భుతమైన టెస్టు కెరీర్‌కు అభినందనలు' అని సచిన్ ఎక్స్ (ట్విటర్)లో పోస్టు పెట్టాడు. 2013లో వాంఖడే వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌తో సచిన్ టెస్టులకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

## టీమ్ఇండియా టెస్ట్ కెప్టెన్సీ రేసు నుంచి బుమ్రా ఔట్!



**ఇంటర్నెట్ డెస్క్:** టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో తదుపరి కెప్టెన్ ఎవరనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. టీమ్ఇండియా జూన్‌లో ఇంగ్లండ్‌లో అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇంతకు ముందు వరకు తదుపరి కెప్టెన్‌గా బుమ్రా పేరు ఎక్కువగా వినిపించేది. గతంలో ఈ 'పేస్'గుర్రం మూడుసార్లు టెస్టుల్లో టీమ్ఇండియాకు సారథిగా కూడా వ్యవహరించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒకసారి, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచుల్లో రెండుసార్లు కెప్టెన్సీ బాధ్యతలు మోశాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో పెర్త్ టెస్టులో భారత్‌ను గెలిపించి చరిత్ర సృష్టించాడు. కానీ, ప్రస్తుతం బుమ్రా కెప్టెన్సీ రేసు నుంచి స్వయంగా తప్పుకొన్నట్లు తెలుస్తోంది.

వర్క్‌లోడే కారణం...

జూన్‌లో జరగనున్న ఇంగ్లండ్ సిరీస్‌లో వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా పూర్తి మ్యాచ్‌లు ఆడలేడు. ఇటీవల వెన్నెముక గాయం నుంచి కోలుకున్న బుమ్రా పూర్తి సిరీస్ ఆడే అవకాశం లేదు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సందర్భంగా గాయపడిన బుమ్రా ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ఆడలేకపోయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లోనూ కొన్ని ప్రారంభ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. ఈ పరిస్థితిలో బుమ్రా పూర్తిస్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు మోయలేడు.

శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు..!

సెలక్షన్ కమిటీ టీమ్ఇండియా టెస్ట్ సారథ్యాన్ని ఇప్పటికే వన్డే ఫార్మాట్‌లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న శుభ్‌మన్ గిల్‌కు అప్పగించనున్నట్లు సమాచారం. వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను నియమించనున్నట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటించడానికి కొన్ని రోజుల సమయం పట్టవచ్చు. మొత్తానికి రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ తర్వాత గిల్, పంత్ నేతృత్వంలో టీమ్ఇండియాకు టెస్ట్ క్రికెట్‌లో కొత్త శకం ప్రారంభం కానుంది!

ఇంగ్లండ్, ఇండియా టెస్ట్‌మ్యాచ్‌ల షెడ్యూల్

మొదటి టెస్ట్: జూన్ 20 – జూన్ 24 – హెడ్డింగ్లీ

రెండో టెస్ట్: జులై 2 – జులై 6 – ఎడ్జ్‌బాస్టన్

మూడో టెస్ట్: జులై 10 – జులై 14 – లార్డ్స్

నాలుగో టెస్ట్: జులై 23 – జులై 27 – ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్

అయిదో టెస్ట్: జులై 31 – ఆగస్టు 4 – ఓవల్

# నయన్ దూకుడు తగ్గడానికి రీజన్ అతనేనా..?





కోలీవుడ్ లేడీ సూపర్ స్టార్ నయనతార ఈమధ్య కాస్త దూకుడు తగ్గించిందని చెప్పొచ్చు. బాలీవుడ్ లో జవాన్ సినిమా చేసి సూపర్ హిట్ అందుకున్న నయనతార కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తుంది. ఐతే ఎందుకో అమ్మడు ఇదివరకు అంత దూకుడు చూపించలేక పోతుంది. అంతేకాదు స్టార్ సినిమా ఆఫర్లు కూడా చాలా తగ్గిపోయాయి. ఇదివరకు అక్కడ టాప్ స్టార్స్ ఒకరు కాకపోతే మరొకరు నయనతారతో సినిమాలు చేస్తుంటారు.

ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోయినా సరే టైం ఇచ్చి మరీ ఆమెను తీసుకునే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే అలా లేదు. నయనతారకు అవకాశాలు రాకపోవడం వెనక రీజన్ ఆమె ధనుష్ తో పడిన గొడవే అన్న టాక్ ఉంది. నయనతార పెళ్లి డాక్యుమెంటరీ పై ధనుష్ కేసు వేయడంపై తిరిగి నయన్ కూడా అదే రేంజ్ లో ఎటాకింగ్ కి దిగింది.ఐతే ఇక్కడ తప్పు ఎవరిది అన్నది పక్కన పెడితే నయన్ ధనుష్ మధ్య ఉన్న దూరం ఆడియన్స్ కు తెలిసింది. ఈ క్రమంలో ధనుష్ వల్ల నయనతారకు అవకాశాలు రాకుండా అవుతున్నాయి. కారణం అతనా కాదా అన్నది పక్కన పెడితే ధనుష్ తో నయన్ గొడవ ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసిందని చెప్పొచ్చు. ధనుష్ తో నయనతార కూడా కలిసి నటించింది. వాళ్లిద్దరు కలిసి నటించినప్పుడు ఎలాంటి గొడవలు లేవు.ఎప్పుడైతే ధనుష్ నిర్మాణంలో చేసిన నాన్ రౌడీ ధాన్ సినిమా క్లిప్ ని తన డాక్యుమెంటరీలో వాడిందో అప్పటి నుంచి ఆమెకు ధనుష్ తో దూరం పెరిగింది. ఇద్దరు ఎదురుపడ్డా పలకరించుకోలేనంతగా పరిస్థితులు వచ్చాయి. ఇలా స్టార్ హీరో స్టార్ హీరోయిన్ ఫైట్ పరిశ్రమకు మంచిది కాదని తెలిసినా కూడా వాళ్లు దాన్ని కొనసాగిస్తున్నారు.ఇక ఇదే దారిలో నయనతారకు రావాల్సిన అవకాశాలు కూడా కొన్ని మిస్ అవుతున్నట్టు తెలుస్తున్నాయి. మరి నయనతార ధనుష్ మధ్య ఈ డిస్టన్స్ ని ఎవరు దగ్గర చేస్తారన్నది చూడాలి. ఎవరికి వారు తమ సినిమాలు చేస్తూ ఉన్నా కూడా నయనతార కెరీర్ లో స్పీడ్ తగ్గిందన్నది మాత్రం ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

**జినాల్ జోషి ఒక ఫ్రేమ్ కోసం చాలా గ్లామ్**



**ఆకాంక్ష సింగ్ ఒక ఫ్యాషన్ ట్రెండ్ సెట్టర్ కూడా అయిన బహుముఖ నటి**

# చరణ్, తారక్, ప్రభాస్ లా మహేష్ శ్రమించలేదా?



బాహుబలి సమయంలో ప్రభాస్, రానాలు సినిమా ప్రారంభానికి ముందు ఎలా సన్నధం అయ్యారో తెలిసిందే. ప్రభాస్ డ్యూయెల్ రోల్స్ పోషించాల్సి రావడంతో ఒక పాత్రకు బరువు పెరగడం..మరో పాత్రకు బరువు తగ్గడం జరిగింది. ప్రభాస్ బాడీలో ఈ మార్పు స్పష్టంగా కనిపించింది. అమరేంద్ర బాహుబలిలో కనిపిచండం కోసం భారీ దేహం... మహేంద్ర బాహుబలిలో కనిపించడం కోసం మరోలా శరీరంలో మార్పులు తీసుకురావాల్సి వచ్చింది. అందుకోసం ప్రభాస్ ఎంతో కష్టపడ్డాడు. ఒకకొన దశలో అనారోగ్యానికి గురయ్యాడు. భల్లాల దేవ పాత్ర కోసం రానా కూడా అంతే శ్రమించాల్సి వచ్చింది. భారీ దేహంతో కూడిన శరీరం కోసం తీసుకునే ఆహారంలో మార్పులు, కసరత్తులు చేసే సమయంలో మార్పులు ఇలా ఎన్నో చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత %-%ఆర్ ఆర్ ఆర్%-% సినిమా కోసం రామ్ చరణ్, ఎన్టీఆర్ కూడా అంతే శ్రమిం చారు. బ్రిటీష్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో చరణ్ భారీ దేహం...సిక్స్ ప్యాక్ లుక్ ఆ ట్రాన్స ఫర్మేషన్ చూసే స్టన్ అయ్యారంతా. ప్రభాస్ కష్టమంతా అందులో కనిపించింది. అలాగే ఎన్టీఆర్ కొమారం భీమ్ రోల్ కోసం అంతకు మించి శ్రమించాడు. బరువు మరింతగా తగ్గి సిక్స్ ప్యాక్ లంగోటా లుక్ చూడొచ్చు. అడవి బిడ్డగా తారక్ ఎంతో శ్రమించాడు.

రాజమౌళితో సినిమా అంటే హీరో ఇలా తయారవ్వాల్సి ఉంటుంది. మహేష్ రాజమౌళి సినిమా విషయం బయటకు వచ్చినప్పుడు ఎన్టీఆర్ చేస్తున్నావ్ గా? జక్కన్న తో! సినిమా అంటే ఎలా ఉంటుందోనని ఓ షోలో ఆటపట్టించాడు. మరి మహేష్ అలా రెడీ అయ్యాడా? మిల్క్ బోయ్ ని జక్కన్న అంతగా కష్టపెట్టాడా? అంటే అదెక్కడా కనిపించడం లేదు. లుక్ పరంగా మహేష్ బాడీలో ఎలాంటి కొత్త మార్పులు రాలేదు. %-%గుంటూరు కారం%-% టైమ్ లో ఉన్న వెయిట్ లోనే కొనసాగుతున్నారు. వచ్చిన మార్పు ఏదైనా ఉంది? అంటే అది కేవలం ఒక్క హెయిర్ స్టైల్లో మాత్రమే. అంతకు మించి ఒక్క ఛేంజ్ కూడా మహేష్ లో రాలేదు.

విదేశాల్లో...ఆఫ్రికన్ అడవుల్లో ట్రైనింగ్ తీసుకున్నాడని ప్రచారం జరిగింది. కానీ అలా ట్రైనింగ్ తీసు కుంటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయి. స్కిన్ టోన్ మారుతుంది. ముఖంలో మార్పులొస్తాయి. కానీ అవెక్కడా మహేష్ లో కనిపించలేదు. దీంతో రాజమౌళి మహేష్ని పెద్దగా కష్టపెట్టినట్లు ఎక్కడా కనిపిం చడం లేదనే టాపిక్ మొదలైంది. మేకోవర్ టార్గెట్ లేకుండానే మహేష్ బరిలోకి దిగడంటున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com